VELTHURU TELUGU DAILY


# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : బుధవారం 16.09.2026
సంపుటి : 09 సంచిక : 95, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



2

## ఈనెల 17 న ఉపరాష్ట్రపతి పర్యటన

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15:

## ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ -V తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి..
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రిని పునరుద్ధరించండి
- టూరిజం, ఎడ్యుకేషన్ రంగాల్లో సహకరించండి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15:



భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vను కోరారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు.తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, అగా ఖాన్ ఫౌండేషన్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–V తండ్రి, దివంగత ఆగా ఖాన్–IV మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరపున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vకు సీఎం గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు.

▶ మిగతా 2లో

## గ్రామీణ నిరుద్యోగానికి పరిశ్రమలు —యువత అనుసంధానమే పరిష్కారం




- సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా
- 300 కంపెనీలకు ఆహ్వానం.. 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు
- ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు
- ఆఫర్ లెటర్లు అందజేయనున్న పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ప్రతి అభ్యర్థికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూ అవకాశాలు కల్పించేలా ఏర్పాట్లు
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

9

వెలుతురు హైదరాబాద్/సూర్యాపేట, సెప్టెంబర్ 15:

## భాగ్యనగరంలో కదం తొక్కిన బీజేపీ మహిళా మోర్చా 'మహిళా శక్తి స్కూటీ ర్యాలీ'

- బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి గారి ఆధ్వర్యంలో ర్యాలీ.
- చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి అసెంబ్లీ సర్దార్ పటేల్ విగ్రహం వరకు వేలాదిగా కదిలిన ఆడబిడ్డలు
- రజాకార్ల వారసులైన ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ విమోచన వేడుకలు జరపడం లేదు: కిషన్ రెడ్డి, ఎన్. రాంచందర్ రావు
- సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్స్ వేడుకలను విజయవంతం చేయాలని మహిళా లోకానికి పిలుపు



2

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:

## ప్రధాని మోదీ జన్మదినం, 25 ఏళ్ల ప్రజాసేవ వేడుకలు...



2

- సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు బీజేపీ సేవా కార్యక్రమాలు
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్యకు ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు
- నవంబర్ 19 నుంచి 'రాజీవ్ యువ వికాసం' తొలి విడత సాయం
- ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాల వంటశాలలు

8

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:

1

## రేవంత్‌తో నా వేవ్‌లెంగ్ మ్యాచ్ అయింది: మహేష్ కుమార్ గౌడ్

- రెండేళ్లలో పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేశాం
- సీఎల్పీలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిట్‌చాట్

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 15:

టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా, సంతృప్తికరంగా సాగిందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేసి కార్యకర్తలకు భరోసా కల్పించామని తెలిపారు. సీఎల్పీలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.



2

## ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15, :

బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం"కు దరఖాస్తుల స్వీకరణ గడువును 2026 సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల మంది అర్హులైన బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీపై అందించనున్నట్లు మంత్రి తెలిపారు.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2026 సెప్టెంబర్ 30వ తేదీలోగా TGOBMMS పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు విజ్ఞప్తి చేశారు.బీసీ మహిళలకు ఇంటి నుంచే స్వయం ఉపాధి పొందే అవకాశాలను కల్పించడం, తద్వారా వారి కుటుంబాల ఆదాయాన్ని పెంపొందించి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి తెలిపారు.పథకానికి సంబంధించిన సమాచారం అర్హులైన ప్రతి




మహిళకు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు.

## ఆశీర్వాద దీపం వెలిగించండి – మోదీని దీవించండి



- గుజరాత్ సీఎం, దేశ ప్రధానిగా 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై బీజేపీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు
- సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరాలు నిర్వహిస్తాం
- కేంద్ర పథకాల లబ్దిదారులంతా భాగస్వాములు కండి
- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 7 వరకు స్కూళ్లలో పిల్లలకు చిత్రలేఖనం, స్పీచ్ పోటీలు
- అంగన్ వాడీలు, ఆశా వర్కర్లకు సన్మానిస్తాం
- మోదీ పాలనలో గ్రామాల్లో వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహిస్తాం

10

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 15:

## హైదరాబాద్ రవాణా వ్యవస్థ విస్తరణకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక

- నగరానికి నలువైపులా బస్ టెర్మినల్స్ ఏర్పాటు దిశగా చర్యలు
- గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్‌పై ప్రతిపాదనలు
- అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్‌కే పరిమితం చేసేలా కార్యాచరణ
- లాస్ట్ మైల్ కనెక్టివిటీ ద్వారా మెట్రో, ఎంఎంటీఎస్, సిటీ బస్సులతో ప్రయాణికులకు అనుసంధానం



2

- నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:

## ఇందిరమ్మ ఇండ్లు టవర్స్

- నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తుల గడువు పొడిగింపు
- సెప్టెంబర్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ
- వరుస సెలవులు, పండుగల దృష్ట్యా నిర్ణయం

4

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15, 2026:

# ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ -V తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

### మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి

మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసా, మూసా నదుల సంగమంగా ఏర్పడిన మూసీ ఆక్రమణలకు గురికావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు.మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



### ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-V ఆసక్తి

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–V ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకోసం సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని వివరించారు. ఫ్యూచర్ సిటీని నెట్–జీరో సిటీగా ఏర్పాటు చేస్తామని, దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఉంటుందని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vకు తెలిపారు.ఇప్పటికే అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం వెల్లడించారు.

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 2.5 శాతం ఉందని, దాన్ని 10 శాతానికి పెంచుతామని తెలిపారు.ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vకు సీఎం తెలిపారు. సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–V సీఎం ఆహ్వానించారు. సమ్మిట్‌లో 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, వ్యాపార అవకాశాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని సీఎం వివరించారు.

### విద్యా, పర్యాటక రంగాల్లో సహకారంపై చర్చ

ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vకు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయని ఆయన తెలిపారు.మరోవైపు, ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు.పర్యాటక రంగంలో ఆఅగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని ఆమె కోరారు.



## భాగ్యనగరంలో కదం తొక్కిన బీజేపీ మహిళా మోర్చా 'మహిళా శక్తి స్కూటీ ర్యాలీ'

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి గారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన చారిత్రక 'మహిళా శక్తి స్కూటీ ర్యాలీ' ఘనంగా జరిగింది. వేలాది మంది మహిళలు భాగ్యనగర వీధుల్లో కదం తొక్కారు. చార్మినార్ వద్దగల ప్రసిద్ధ భాగ్యలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభమైన ఈ భారీ స్కూటీ ర్యాలీ, అసెంబ్లీ ప్రాంగణంలోని ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం వరకు ఉత్సాహభరితంగా సాగింది. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. రజాకార్ల వారసులైన ఎంఐఎంకు తలొగ్గి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ విమోచన చరిత్రను మరుగున పడేసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. నాటి పోరాటాలు, త్యాగాలను నేటి నవతరం (జెన్–జీ, జెన్–ఆల్ఫా) తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి ఇంటికీ ఈ వాస్తవ చరిత్ర చేరాలని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం సైన్యం, రజాకార్లు గ్రామాలపై పడి సాగించిన హత్యలు, అత్యాచారాలు, దోపిడీలను తెలంగాణ మహిళలు అద్భుత ధైర్యంతో ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. నాటి హైదరాబాద్ సంస్థానంలోని మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విముక్తి దినోత్సవాలు జరుపుతుంటే, నిజాం కేంద్రమైన హైదరాబాద్‌లో మాత్రం కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు కేవలం ఎంఐఎం ఓటు బ్యాంక్ రాజకీయాలకు భయపడి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న అధికారిక వేడుకలకు ప్రజలంతా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతి ఆడబిడ్డ ధైర్యానికీ, ఆత్మగౌరవానికీ మారుపేరని కొనియాడారు. నాడు రజాకార్ల దురాగతాలను రోకలిబండలు, కారపు ముద్దలతో ఎదిరించిన వీరనారీమణుల పోరాట పటిమే నేటి మహిళా సమాజానికి ఆదర్శమని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విమోచన వేడుకల్లో మహిళలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ రవాణా వ్యవస్థ విస్తరణకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి హైదరాబాద్‌లోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి రాకుండా ఆయా దిశల్లో ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దీంతో నగరంలోకి వచ్చే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రి సమయాల్లో రోడ్లపైకి పెద్ద సంఖ్యలో రావడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు కాలుష్యం కూడా పెరుగుతోందని మంత్రి తెలిపారు.ఈ సమస్యకు పరిష్కారంగా ప్రైవేట్ బస్సులను కూడా నిర్దేశిత బస్ టెర్మినల్స్ ద్వారా నిర్వహించే విధానంపై ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. అవసరమైన నిబంధనల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు చేస్తూ టెర్మినల్స్‌ను వినియోగించుకునే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ దూరప్రాంత బస్సులు నగరంలోని రద్దీ ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధానం అమలులోకి వస్తే నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.గాజులరామారం ప్రాంతంలో సుమారు 100 ఎకరాలు, శంషాబాద్ వైపు సుమారు 150 ఎకరాల భూమిని బస్ టెర్మినల్ అవసరాలకు కేటాయించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని టెర్మినల్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రయాణికులకు వేచి ఉండే ప్రదేశాలు, పార్కింగ్, కనెక్టివిటీ తదితర సౌకర్యాలను కల్పించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు.



### 2,200 ఎలక్ట్రిక్ బస్సులతో ప్రజా రవాణాకు మరింత బలం

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రానున్న 2,200 ఎలక్ట్రిక్ బస్సులను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు.కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన సిటీ బస్ కనెక్టివిటీ కల్పించడంతో పాటు, బస్ టెర్మినల్స్ నుంచి నగరంలోని ప్రతి ప్రాంతానికి ప్రయాణికులు సులభంగా చేరుకునేలా రూట్లను రూపొందించనున్నట్లు తెలిపారు.టెర్మినల్ ఆధారిత ప్రజా రవాణా వ్యవస్థతో నగరంలోకి వచ్చే బస్సుల సంఖ్యను నియంత్రించడంతో పాటు, ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ప్రజా రవాణా మార్గాలను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు.

### ట్రాఫిక్, కాలుష్య నియంత్రణకు కీలక అడుగు

హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే విధానం వల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహన కాలుష్యం కూడా తగ్గుతుందని మంత్రి తెలిపారు.హైదరాబాద్‌ను మరింత సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## ఈనెల 17 న ఉపరాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15:**

సెప్టెంబర్ 17 వ తేదీన హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఈనెల 17 న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనడానికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ వస్తున్నారని తెలిపారు. 17 న ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకొని ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖలు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ , డీజీపీ సీవీ ఆనంద్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, హైదరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమీషనర్లు సజ్జనార్, సుమతి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌తో నా వేవ్‌లెంగ్త్ మ్యాచ్ అయింది: మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 15:**

సీఎల్పీలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన వేవ్‌లెంగ్త్ మ్యాచ్ అయిందని, ఆయనతో కలిసి రెండేళ్ల పాటు పార్టీని సాఫీగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. చిన్నచిన్న ఇబ్బందులు ఎదురైనా అవలీలగా అధిగమించామని, సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, దీపాదాస్ మున్షీ సహకారంతో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. రేవంత్ రెడ్డితో ఎక్కడా గొడవ జరగలేదని, పార్టీలో అభిప్రాయ భేదాలు సహజమేనని స్పష్టం చేశారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ వార్తలు వచ్చినా, ఎలాంటి గొడవ లేదన్నారు. అభిప్రాయ భేదాలు వచ్చినా సాయంత్రానికే పరిష్కరించుకునేవారమని తెలిపారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తమ లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. డీలిమిటేషన్ లేకపోతే తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లోనూ కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు.

### కుల సర్వేతో సామాజిక న్యాయం

తెలంగాణలో కుల సర్వే ద్వారా నిజమైన సామాజిక న్యాయం జరిగిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ ఆశయానికి అనుగుణంగా కుల సర్వేను శాస్త్రీయంగా, సమర్థవంతంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కుల సర్వేను తొక్కిపెట్టడం దురదృష్టకరమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కుల సర్వే నిర్వహిస్తామని చెప్పారు.ఏఐసీసీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని బూత్ స్థాయి వరకు తీసుకెళ్లామని, సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు 57 శాతం వరకు విజయం సాధించారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించామని వెల్లడించారు.

### క్రమశిక్షణ విషయంలో రాజీ లేదు

బీసీ మంత్రిని తొలగించిన సమయంలో తాను కూడా బాధపడ్డానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సురేఖపై చర్యలు ఏఐసీసీ నిర్ణయం మేరకే తీసుకున్నామని చెప్పారు. క్రమశిక్షణ తప్పి హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని, క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఏఐసీసీ నిర్ణయించిందన్నారు.తన అధ్యక్షతన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. రెండేళ్ల ప్రయాణం ఎలాంటి లోటుపాట్లు లేకుండా సాగిందని, పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లామని చెప్పారు.

### ఈ నెలాఖరులోగా వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

ఈ నెలాఖరులోపు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఏఐసీసీ ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో కొత్త విధానం అమలు చేశామని, ఢిల్లీ నుంచి అబ్జర్వర్లను పంపించి సమీక్షించిన అనంతరం డీసీసీ అధ్యక్షులను ప్రకటించామని తెలిపారు.సొసైటీ నియామకాల్లో మండల అధ్యక్షుల నిర్ణయానికే ప్రాధాన్యం ఇచ్చామని, ఇందుకోసం ఏఐసీసీ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల నుంచి కొంత ఇబ్బంది ఎదురైనా కార్యకర్తల విషయంలో మండల అధ్యక్షుల అభిప్రాయానికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు.ఎమ్మెల్యే టికెట్ల విషయంలో డీసీసీ అధ్యక్షుల అభిప్రాయం కీలకమని, పీఏసీలో టికెట్‌పై చర్చకు ముందే డీసీసీ అధ్యక్షుడి అభిప్రాయం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకునే వారు తప్పనిసరిగా డీసీసీ అధ్యక్షుడిని కలవాలని, నామినేటెడ్ పదవుల భర్తీలోనూ డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



## ప్రధాని మోదీ జన్మదినం, 25 ఏళ్ల ప్రజాసేవ వేడుకలు...

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 25 ఏళ్ల నిర్విరామ ప్రజాసేవ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ప్రధాని మోదీ సేవా స్ఫూర్తితో ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ముఖ్యమైన సేవా కార్యక్రమాలు:

ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి, ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు దేశసేవ కొనసాగించాలని ఆకాంక్షించడం, ప్రజలకు చేరువగా సేవా యాత్రల నిర్వహణ, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి దాదాపు 25 లక్షల మంది విద్యార్థులను భాగస్వాములను చేయడం,ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను ఘనంగా జరుపుకోవడంతో పాటు, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే 'వికసిత్ భారత్' నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు మారబోయిన రవి కుమార్ యాదవ్, పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మూల అనిల్, రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యకులు హన్మంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త జోష్... మహేష్ నాయకత్వంలో సంస్థాగతంగా బలోపేతం

- పీసీసీ అధ్యక్షులుగా రెండేళ్లు పూర్తి – గాంధీ భవన్‌లో అంబరాన్నంటిన సంబరాలు...
- పి.ప్రసన్నకుమార్ శర్మ, కొప్పుల ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి టీపీసీసీ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీ భవన్‌లో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. ఈ రెండేళ్లలో పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేయడం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, BLA–1, BLA–2 కార్యక్రమాలను విస్తరించడం, SIR కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం, పార్టీ–ప్రభుత్వ సమన్వయాన్ని పెంచడం, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, మహిళా కాంగ్రెస్–యువజన కాంగ్రెస్–సేవాదళ్ సహా ఫ్రంటల్ ఆర్గనైజేషన్లను క్రియాశీలం చేయడం, జిల్లా–నియోజకవర్గ స్థాయి నాయకత్వాన్ని సమన్వయం చేయడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండడం, పార్టీ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించడం వంటి అనేక కీలక కార్యక్రమాలు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో జరిగాయి.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గాంధీ భవన్‌కు తరలివచ్చి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.గాంధీ భవన్ ప్రాంగణం కాంగ్రెస్ జెండాలతో, నాయకులు–కార్యకర్తల నినాదాలతో సందడిగా మారింది. హైదరాబాద్, సికింద్రాబాద్, ఖైరతాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు గద్వాల, మహబూబ్‌నగర్ సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కాంగ్రెస్ నాయకులు, జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, రాష్ట్ర నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, సేవాదళ్, ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- మహేష్ నాయకత్వంలో 10 కీలక ముందడుగులు
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ బలోపేతం
- పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహేష్ కుమార్ గౌడ్ గారు పార్టీ సంస్థాగత నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ వ్యవస్థను మరింత చురుకుగా మార్చేందుకు కృషి చేశారు.
- బూత్ స్థాయి వ్యవస్థకు ప్రత్యేక ప్రాధాన్యత
- ఎన్నికల్లో పార్టీ విజయానికి బూత్ స్థాయి యంత్రాంగమే కీలకమనే లక్ష్యంతో BLA-1, BLA-2 వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించారు.
- SIR కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం
- ఓటర్ల జాబితాలపై అవగాహన, పార్టీ బూత్ స్థాయి వ్యవస్థను సమన్వయం చేయడం, SIR కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడంలో పీసీసీ నాయకత్వం కీలక పాత్ర పోషించింది.
- ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులతో సమన్వయం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.
- పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్‌కు నిజమైన బలమనే భావనతో మహేష్ కుమార్ గౌడ్ గారు జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు కార్యకర్తలతో నిరంతరం మమేకమయ్యారు. వారి సమస్యలను తెలుసుకుని పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేశారు.

### ఫ్రంటల్ ఆర్గనైజేషన్లకు కొత్త ఊపు

మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, సేవాదళ్ తదితర అనుబంధ విభాగాలను పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేస్తూ యువత, మహిళలు, సామాజిక వర్గాల మధ్య కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టారు.



### జిల్లా కాంగ్రెస్ నాయకత్వంతో నిరంతర సమన్వయం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, మండల స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేస్తూ స్థానిక సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావడం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ యంత్రాంగాన్ని చైతన్యపరిచారు. ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ–ప్రభుత్వ సమన్వయానికి ప్రాధాన్యత ఇచ్చారు.

### నిరంతర పార్టీ కార్యక్రమాలతో శ్రేణుల్లో ఉత్సాహం

గాంధీ భవన్‌కే పరిమితం కాకుండా జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో నిరంతర చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారు.

### ఎన్నికలే లక్ష్యంగా సంస్థాగత సన్నద్ధత

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు, రాజకీయ పోరాటాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత వ్యవస్థను ఇప్పటి నుంచే సిద్ధం చేయడంపై పీసీసీ నాయకత్వం దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా నాయకులు–కార్యకర్తలను ఏకం చేయడం తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పార్టీ ఐక్యతను, సమష్టి నాయకత్వాన్ని పేతం చేసే ప్రయత్నం చేశారు.

### కాంగ్రెస్ విజయమే అంతిమ లక్ష్యంగా ముందడుగు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడం, ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం, ప్రజలతో పార్టీ అనుబంధాన్ని మరింత పెంచడం లక్ష్యంగా మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది.

### "ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి... పార్టీ చేస్తున్న ప్రజా కార్యక్రమం"

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఒక వైపు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుండగా, మరోవైపు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో పార్టీ సంస్థాగతంగా బలోపేతం అవుతోంది.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలను పార్టీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా పార్టీ–ప్రభుత్వ సమన్వయానికి పీసీసీ అధ్యక్షులు ప్రాధాన్యత ఇచ్చారు.

### గాంధీ భవన్‌లో కార్యకర్తల సందడి

రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ గారు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలను స్వయంగా కలుసుకున్నారు. వారితో ఆత్మీయంగా మాట్లాడి, పార్టీ కోసం చేస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మహేష్ కుమార్ గౌడ్ గారి రెండేళ్ల పదవీకాలం తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత చైతన్యానికి, కార్యకర్తల సమీకరణకు, పార్టీ కార్యక్రమాల విస్తరణకు ఒక ముఖ్య మైన దశగా నిలిచిందని పేర్కొన్నారు.

ముందున్న లక్ష్యం – తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడం రెండేళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు."కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం...తెలంగాణలో కాంగ్రెస్ విజయమే మన అందరి ధ్యేయం" అనే నినాదంతో పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు శక్తివంతంగా తీర్చిదిద్దుతామని పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహే ష్ కుమార్ గౌడ్ గారు రెండేళ్ల పదవీకాలా న్ని పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ప్రసన్న కుమార్ శర్మ,శ్రీ కొప్పుల ప్రవీణ్ కుమార్ సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పీసీసీ అధ్యక్షులకు అభినందనలు తెలియజేయడం ద్వారా మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్న విశ్వాసం, అభిమానం మరోసారి వెల్లడైంది.

# బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోండి

- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విచారణ జరపండి
- ప్రజలు వేసిన ఓటును దుర్వినియోగం చేసిన ప్రజాప్రతినిధులపై అనర్వ్హత వేటు వేయాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నేత ఇందిరాశోభన్ ఫిర్యాదు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**



తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులు, ఇతర అధికారుల పట్ల అత్యంత అసభ్యంగా ప్రవర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి ఆమె ఒక లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. చట్టసభల పవిత్రతను మంటగలుపుతూ, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సదరు ప్రజా ప్రతినిధులపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వారు పోటీ చేయకుండా అడ్డుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఎన్నికల సంఘం ద్వారానే ఏ పౌరుడికైనా ఓటు హక్కు లభిస్తుందని, అలాంటి ఓటర్ల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే, ఇలా ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమంటే ఓట్లను దుర్వినియోగపరచడమే అవుతుందన్నారు.

### అర్ధనగ్న ప్రదర్శనలు, దాడులకు యత్నం..

ఈ నెల 7న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన పేరుతో సభ్య సమాజం తల దించుకునేలా ప్రవర్తించారని ఇందిరాశోభన్ తన ఫిర్యాదులో ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసుల ముందే కనీస ఇంగితజ్ఞానం లేకుండా తమ టీ షర్టులు విప్పేసి అర్ధనగ్నంగా ప్రదర్శనకు దిగారని మండిపడ్డారు. అంతేకాకుండా ఇతర పోలీసు అధికారుల కాలర్లు పట్టుకుని దాడికి యత్నించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆమె విమర్శించారు. చట్టాలను అమలు చేసే పోలీసుల పట్ల, అందులోనూ మహిళా అధికారుల పట్ల చట్టసభల ప్రతినిధులే ఇలా అమానుషంగా ప్రవర్తించడం వారి నైతిక పతనానికి నిదర్శనమని ఘాటుగా స్పందించారు.

### రాజ్యాంగ విలువల ఉల్లంఘనే..

నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కే అయినప్పటికీ, అది ఇతరుల గౌరవానికి, ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఉండకూడదని ఇందిరాశోభన్ గుర్తు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 15, 21లతో పాటు, భారత న్యాయ స్మృతి ప్రకారం మహిళల పట్ల ఈ తరహా ప్రవర్తన తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గెలిచిన ప్రజాప్రతినిధులే.. ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని ఎన్నికల తీవ్రంగా పరిగణించాలని కోరారు.

### సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా విచారణ జరపాలి

ఈ ఘటనపై అసెంబ్లీ ప్రాంగణంలోని సీసీటీవీ ఫుటేజీలు, వీడియోల ఆధారంగా సమగ్ర విచారణ జరిపించాలని ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. నైతిక పతనం, రాజ్యాంగ విలువల ఉల్లంఘన కింద ఈ ఘటనను పరిగణించి బాధ్యులైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తరహా నేరపూరిత మనస్తత్వం ఉన్న వ్యక్తులు భవిష్యత్తులో తిరిగి చట్టసభల్లో అడుగుపెడితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళల ఆత్మగౌరవాన్ని రక్షించే దిశగా ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించి కఠిన నిర్ణయం తీసుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు ఆమె తన వినతిపత్రంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మహిళా నాయకులు రేణుక గౌడ్, రజని, జోత్స్న తదితరులు ఎలక్షన్ కమిషన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఐక్యంగా ముందుకు సాగితేనే గౌడ్ సమాజ అభివృద్ధి: డాక్టర్ బండి సాయన్న గౌడ్

- వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**వికారాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ద్వారా గౌడ్ ఉద్యోగులు, అధికారులు, వివిధ రంగాల్లోని ప్రొఫెషనల్స్‌ను ఐక్యం చేసి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు.వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన గోపా సర్వసభ్య సమావేశానికి డాక్టర్ కలాల్ సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడు తూ, సుమారు 375 సంవత్సరాల క్రితమే బహుజనులను ఏకం చేసి, సామాజిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులను సంఘటితం చేసి గోల్కొం డను స్వాధీనం చేసుకుని, సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో గౌడ్ సమాజం ఐక్యంగా పనిచేసినప్పుడే చట్టసభల్లో మన ప్రాతినిధ్యం పెరుగుతుందని, మనకు రావాల్సిన హక్కులు, వాటాలు సాధించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ఎన్ని కుల, ఉద్యోగ సంఘాల్లో సభ్యులుగా ఉన్నప్పటికీ, గోపాలో సభ్యత్వానికి అర్హత ఉన్న ప్రతి గౌడ్ ఉద్యోగి, అధికారి, ప్రొఫెషనల్ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకుని జాతి ఐక్యత, విద్య, ఉద్యోగ, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, ప్రయత్నం, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి మండలానికి చెందిన గౌడ్ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ ముందుకు వచ్చి మండలాల వారీగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తే తక్కువ సమయంలోనే గోపా సభ్యత్వాన్ని విస్తృతం చేయవచ్చని తెలిపారు.మరో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ముందుగా గౌడ్‌లు ఐక్యమై, అనంతరం యావత్ బహుజన సమాజాన్ని కలుపుకుని ముందుకు సాగితే రాష్ట్ర రాజకీయ, సామాజిక రంగాల్లో బలమైన శక్తిగా ఎదగగలమని అన్నారు. వ్యక్తిగత విభేదాలు, ఇతర సమస్యలను పక్కన పెట్టి




ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీ సర్వసభ్యుల సమక్షంలో, వారి ఆమోదంతో వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీని ప్రకటించారు.

- జిల్లా అధ్యక్షులు: డాక్టర్ కలాల్ సత్యనారాయణ గౌడ్
- ప్రధాన కార్యదర్శి: గోవింద్ సతీష్ గౌడ్
- ప్రధాన కార్యదర్శి: వెంకటేష్ గౌడ్

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బండి సాయన్న గౌడ్, వికారాబాద్ జిల్లాలో గోపా సభ్యత్వాన్ని విస్తృతంగా పెంచి, గౌడ్ ఉద్యోగులు, అధికారులు, ప్రొఫెషనల్స్‌ను ఒకే వేదికపైకి తీసుకురావాలని సూచించారు.సమావేశాన్ని గోవింద్ సతీష్ గౌడ్ సమన్వయంతో చక్కగా నిర్వహించగా, గౌండ్ల వెంకటేష్ గౌడ్ సమావేశానికి హాజరైన సభ్యులను ఆహ్వానించి, అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, జిల్లా గౌడ పెద్దలు బండెప్ప గౌడ్, బాలరాజ్ గౌడ్, నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, శంకర్ గౌడ్, నర్సింహులు గౌడ్, శ్రీహరి గౌడ్ పాల్గొని ప్రసంగించారు.



## రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

- విద్య, పోషకాహారం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- గురుకులాల్లో మెస్ ఛార్జీలు 40 శాతం పెంపు
- 10 వేల మంది ఉపాధ్యాయుల నియామకం
- శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, వెలుతురు సెప్టెంబర్ 15:**



రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన పోషకాహారం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని తెలిపారు.మందమర్రిలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో షేర్ ది విజన్ ఫౌండేషన్ చైర్మన్ నారాయణ అందించిన స్కూల్ బ్యాగులను మంత్రి విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి.. వారిలో ఉన్న క్రమశిక్షణ, చదువుపై ఆసక్తి, ఉన్నత లక్ష్యాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.గురుకుల విద్యార్థులకు పోషకాహారం అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గురుకులాల్లో మెస్ ఛార్జీలను 40 శాతం పెంచామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టినట్లు వెల్లడించారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వసతి వంటి అన్ని రంగాల్లో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం, దాతలు కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మందమర్రి గురుకుల పాఠశాల అభివృద్ధికి గతంలో డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అవసరమైన అదనపు వసతుల కల్పనకు కూడా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాకా వెంకటస్వామి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 2 వేలకుపైగా పాఠశాలల్లో ఫర్నిచర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు మరింత మెరుగైన అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రస్తుత పాఠశాలల్లో ఒకదానికి సైనిక్ స్కూల్ తరహా సౌకర్యాలు కల్పించే అంశంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించినట్లు వెల్లడించారు.క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వసతి తదితర సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పదో తరగతిలో మెరిట్ సాధించే విద్యార్థులకు ఈ పాఠశాలలో మంచి అవకాశాలు లభిస్తాయని, ప్రభుత్వమే విద్యా ఖర్చులను భరిస్తుందని చెప్పారు.విద్యార్థులు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు వంటి ఉన్నత లక్ష్యాలను సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.

## ఇంజనీర్ల కృషితోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం



- జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

భారతదేశం గర్వించదగిన తొలి తరం ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటున్న జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఆర్అండ్‌బీ శాఖ ఈఎన్‌సీ లింగారెడ్డి, చీఫ్ ఇంజనీర్లు బి.వి. రావు, ధర్మారెడ్డి, వసంత్ నాయక్, నర్సింగ్ రావు, వనజతో పాటు పలువురు ఆర్అండ్‌బీ శాఖ ఇంజనీర్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి జాతీయ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి అసాధారణ ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి నేటి ఇంజనీర్లకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు."రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ అభివృద్ధి అనేది ఇంజనీర్ల ప్రతిభ, కృషి లేకుండా సాధ్యం కాదు. రహదారులు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక రంగం, పట్టణాభివృద్ధి నుంచి ఆధునిక సాంకేతిక రంగాల వరకు ప్రతి అడుగులోనూ ఇంజనీర్ల పాత్ర ఉంది. దేశ అభివృద్ధికి ఇంజనీర్లు వెన్నెముకగా నిలుస్తున్నారు" అని మంత్రి అన్నారు. విశ్వేశ్వరయ్య గారు తన జీవితాన్ని దేశ నిర్మాణానికి అంకితం చేశారని, ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, దూరదృష్టిని నేటి తరం ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా సంక్షేమంతో మేళవించి, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఇంజనీర్ల ముందున్న ప్రధాన బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణలో కూడా బలమైన మౌలిక వసతుల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నాణ్యమైన రహదారులు, ఆధునిక భవనాలు, మెరుగైన మౌలిక సదుపాయాల ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఇంజనీర్లు అంకిత భావంతో పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**



రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో మంగళవారం నాడు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ జె.శ్రవణ్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.నల్లగొండ జిల్లాకు చెందిన శ్రవణ్ కుమార్ తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారిగా తమిళనాడు ప్రభుత్వంలో గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖలతో పాటు పలు కీలక హోదాల్లో పనిచేశారు.ప్రస్తుతం కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు..జె.శ్రవణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి,ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లు టవర్స్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15, 2026:**

హైదరాబాద్ క్యూర్ పరిధిలోని ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకం కింద నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20, 2026 వరకు పొడిగించారు.రెండో శనివారం, ఆదివారం, పండుగలు మరియు ఇతర వరుస సెలవుల కారణంగా దరఖాస్తుల గడువును పొడిగించాలని వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తులు అందాయి. వాటిని పరిశీలించిన అనంతరం దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 20 వరకు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ శ్రీ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా తొలుత 16 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలైన చాంద్రాయణగుట్ట, ఎల్‌బీ నగర్, ముషీరాబాద్ మరియు గోషామహల్ పరిధిలో నిర్మించనున్న టవర్లలోని ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ముగిసినప్పటికీ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వరుస సెలవులు మరియు పండుగలను దృష్టిలో ఉంచుకొని గడువును సెప్టెంబర్ 20, 2026 వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు.

సంబంధిత నాలుగు నియోజకవర్గాల ప్రజలు ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని, సెప్టెంబర్ 20లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని శ్రీ వి.పి. గౌతమ్ విజ్ఞప్తి చేశారు.పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు మరియు ఇతర నిబంధనల్లో ఎటువంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను సంప్రదించవచ్చు.

## వాస్తవం

ప్రపంచం సులభమైంది, సాంకేతికత దగ్గరైంది, దూరాలు మాయమయ్యాయి, సౌకర్యాలు పెరిగాయి, అవకాశాలు విస్తరించాయి... అయినా మనిషి "సమయం లేదు" అని చెబుతూనే తన నుంచి తానే దూరమయ్యాడు.

**మనము మర్చిపోతున్నది:**

- **నిశ్శబ్దంగా కూర్చోవడం**
- **మనతో మనం మాట్లాడుకోవడం**
- **మనల్ని మనం అర్థం చేసుకోవడం**
- **కొన్ని స్వచ్ఛమైన క్షణాల్లో మనస్ఫూర్తిగా నవ్వడం**

కానీ ఇవేవీ చేయలేదు – ఎందుకంటే అతనికి సమయం లేదు.
చివరి సత్యం
ఒక రోజు... సమయమే అతని చేతుల నుంచి జారిపోతుంది.

**ఈద శేఖర్**
**-7036997589**

## న్యాయవాదిపై ఖాకీ ప్రతాపం!

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

తమ గౌరవానికి భంగం వాటిల్లితే చలాన్లతో సమాధానం చెప్తాం' అన్నట్టు ఉంది వరంగల్‌లోని కొందరు పోలీసుల తీరు. ఓ వైపు జిల్లాలో శాంతి భద్రతల తీరు ఆందోళన కలిగిస్తుంటే.. మరోవైపు కొందరు ఖాకీలు చలాన్ల జారీపై అత్యుత్సాహం చూపుతున్నారా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి వరంగల్‌లోని ఇంతెజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ సివిల్ ఎస్సై నుంచి ఒక న్యాయవాదికి ఎదురైన ఘటనే ఇందుకు నిదర్శనం. ఈనెల 14న వినాయకచవితి పండుగ రోజు రోడ్డు పక్కన ఆపి ఉంచిన న్యాయవాది గోవర్ధన్ వాహనం వద్దకు వెళ్లి మరీ సదరు ఎస్సై మొత్తం రూ.1500ల విలువైన పలు చలాన్లు విధించాడు. అయితే ఇంత చేసిన సదరు ఎస్సై అక్కడే రోడ్డుపై పార్కింగ్ చేసిన ఇతర వాహనాల జోలికి వెళ్లకపోవడం గమనార్హం. తనకు ఇన్ని చలాన్లు వేసిన పోలీసు అధికారి.. ఆయన వచ్చిన వాహనంలో మాత్రం సీటు బెల్టు ధరించకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయాడని న్యాయవాది తెలిపాడు. కాగా తాను వాహనం నడపకపోయినా తనపై పలు ట్రాఫిక్ చలాన్లు వేశారనీ, తాను న్యాయవాదినని తెలిసిన తర్వాత ఎస్సై తనతో అనుచితంగా వ్యవహరించారని ఆరోపించాడు. "ఎస్సై వాహనం వస్తే గౌరవం లేదా.. ఏయ్.. వైట్ క్యాప్ నీ విద్యార్హత ఏంటి?" అని పోలీసులు తనను ప్రశ్నించారనీ, అగౌరవంగా, వ్యంగ్యంగా మాట్లాడారని తెలిపాడు. పార్కింగ్ పొజిషన్‌లో ఉన్న వాహనం విషయమై నాపై జారీ చేసిన ముఖ్యంగా హెల్మెట్, ఇతర చలాన్ల చట్టబద్ధత, విధానంపై తనకు సందేహాలు ఉన్నాయని అన్నాడు. ఎస్సై నుంచి తనకు ఎదురైన అనుభవం, చలాన్ల జారీపై ఉన్న సందేహాలను వరంగల్ బార్ అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లానని సదరు న్యాయవాది గోవర్ధన్ తెలిపాడు. పోలీసుల నుంచి న్యాయవాదులకు ఎదురైన గత కఠిన అనుభవాల దృష్ట్యా.. ఇప్పుడిది వరంగల్ న్యాయవాదుల్లో చర్చకు దారి తీసింది. కొందరు పోలీసుల దురుసు ప్రవర్తనకు అడ్డుకట్ట వేయాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు. ఒక న్యాయవాది పట్ల పోలీసుల తీరు ఇలా ఉంటే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటనే సందేహం అందరిలో కలుగుతోంది.




## బిజెపి దేశవ్యాప్త సేవా సంకల్ప అభియాన్ ఆశీర్వాద దీపాన్ని వెలిగించండి

దేశ ప్రధానమంత్రి అంటే అది ఒక హోదా, దర్పం కాదు ప్రధాన సేవకుడిగా దేశ ప్రజలకి నిరంతర సేవలు అందిస్తూ దేశ పురోగతికి పాటుపడే బృహత్తర బాధ్యతగా అభివర్ణించిన ఏకైక వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ. గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 ఏళ్లు దేశ ప్రధానిగా 12 ఏళ్లు అంటే 2001 నుంచి ఈరోజు వరకు ఒక్కరోజు సెలవు తీసుకోకుండా నిరంతరంగా నిరాఘాటంగా అనుక్షణం ప్రతినిత్యం దేశం కోసం దేశ ప్రజల కోసం వారి అభ్యున్నతి కోసం నవయుగ కృషి వల్లభుడు ప్రధాని నరేంద్ర మోడీ. సెప్టెంబర్ 15న ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజుని పురస్కరించుకొని ప్రతి ఏటా భారతీయ జనతా పార్టీ 15 రోజులు పాటు సేవ సప్తాహం పేరుమీద అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అయితే ఈ సంవత్సరానికి ఒక ప్రత్యేకత ఉంది. అక్టోబర్ 7, 2001న నరేంద్ర మోడీ గారు గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. ఓ పక్క ప్రధాని మోడీ గారి పుట్టినరోజు మరోపక్క ప్రజా సేవలో వారి రజితోత్సవం. ఈ రెండు మంచి కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించుకోవటానికి బిజెపి దేశవ్యాప్తంగా నెలరోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాల "సేవ సంకల్ప అభియాన్" కి శ్రీకారం చుట్టింది. ఆశీర్వాద దీపం: 140 కోట్ల దేశ ప్రజల్ని తన కుటుంబ సభ్యులుగా భావించి 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రధాని మోడీ గారికి సంఘీభావంగా దేశ ప్రజలు సెప్టెంబర్ 17వ తారీకు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల లోపు మీ ఇళ్లల్లో ఒక దీపాన్ని వెలిగించి ప్రధాని మోడీ గారికి సంఘీభావం తెలియజేయాలని వారిని ప్రోత్సహించాలని ఆశీర్వదించాలని, ఆ ఫోటోను మీ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు: రక్తదాన శిబిరాలు, వైద్య పరీక్ష శిబిరాలు, కంటి పరీక్ష శిబిరాలు, పాఠశాలలో చిత్రలేఖనం వక్తృత్వ పోటీలు వంటి వివిధ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టింది దీనిలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా సంకల్ప అభియాన్ని విజయవంతం చేయాలని ప్రధాని మోడీ గారికి బాసటగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.




పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్

## "నువ్వు చేసే పనిలో ధర్మం ఉన్నప్పుడు... నిన్ను ఎంతమంది వ్యతిరేకించినా వెనుకడుగు వేయకు."

ధర్మం అంటే కేవలం పూజలు, ఆచారాలు మాత్రమే కాదు. నిజాయితీగా ఉండటం, న్యాయం కోసం నిలబడటం, ఎవరికీ అన్యాయం చేయకుండా సమాజానికి మేలు చేసే పని చేయడం కూడా ధర్మమే.మనం మంచి పని ప్రారంభించినప్పుడు అందరూ వెంటనే అర్థం చేసుకోకపోవచ్చు. కొందరు అపార్థం చేసుకుంటారు, మరికొందరు స్వార్థంతో అడ్డుకుంటారు. ఇంకొందరు అసూయతో విమర్శిస్తారు. మన ప్రయత్నాన్ని చూసి భయపడేవారు కూడా మనపై తప్పుడు ప్రచారం చేయవచ్చు. అలాంటి సమయంలో విమర్శలకు భయపడి వెనక్కి తగ్గితే, న్యాయం కన్నా అన్యాయమే బలపడుతుంది. అయితే ధర్మం పేరుతో మొండితనంగా వ్యవహరించకూడదు. మన పని నిజంగా న్యాయమైనదేనా? దాని వల్ల ఎవరికైనా అన్యాయం జరుగుతోందా? మన ఉద్దేశంతో పాటు మనం ఎంచుకున్న మార్గం కూడా సరైనదేనా? అని ఎప్పటికప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. మనలో పొరపాటు ఉంటే సరిదిద్దుకోవడం ఓటమి కాదు—అది నిజమైన గొప్పతనం.ధర్మమార్గంలో నడిచేవారికి వెంటనే విజయం రాకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో అవమానాలు, అపవాదులు, ఒంటరితనం, నష్టాలు కూడా ఎదురవుతాయి. కానీ సత్యంతో కూడిన పని ఆలస్యమైనా తన విలువను నిరూపించుకుంటుంది. మనుషుల అభిప్రాయాలు మారవచ్చు; కానీ మనం చేసిన మంచి పని చరిత్రలో నిలిచిపోతుంది.అందుకే వ్యతిరేకత వచ్చినప్పుడు కోపంతో కాకుండా సహనంతో స్పందించాలి. మాటలతో కాదు—మన ప్రవర్తనతో, నిజాయితీతో, ఫలితాలతో సమాధానం చెప్పాలి. ఎందుకంటే ధర్మానికి బలం అరుపుల్లో ఉండదు; సత్యం, సహనం, నిబద్ధతలో ఉంటుంది.

**నీతో ఎంతమంది ఉన్నారన్నది ముఖ్యం కాదు...**




**నీవు నిలబడిన వైపు న్యాయం ఉందా లేదా అన్నదే ముఖ్యం.**

**ధర్మం నీ అడుగుల్లో ఉన్నప్పుడు ఒంటరిగా కనిపించినా భయపడకు;**

**కాలమే నీ నిజాయితీకి సాక్ష్యంగా నిలుస్తుంది.**

**మీ నక్క యాదగిరి**

# గణేష్ ఉత్సవాల ఏర్పాట్లలో ప్రమాదం

- విద్యార్థిని బలితీసుకున్న విద్యుత్ ఘాతం
- మామిడి తోరణాలు కడుతూ.. అనంత లోకాలకు
- దొంతాన్‌పల్లి ఇక్ఫాయ్ విద్యార్థి దుర్మరణం

**శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 15 :**

మండల పరిధిలోని దొంతాన్‌పల్లిలో గల ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్‌లో తీవ్ర విషాదం నెలకొంది. వినాయక చవితి వేడుకల ఏర్పాట్లలో భాగంగా తోరణాలు కడుతుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై ఓ ఎంబీఏ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన స్థానికంగా మరియు తోటి విద్యార్థుల్లో తీవ్ర శోకాన్ని నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని రాయగడ జిల్లా, కామేతే విలేజ్, భగవతి హెరిటేజ్ నివాసితులైన రఘునాథ కులకర్ణి, రష్మీ కులకర్ణిల కుమారుడు ఆర్య కులకర్ణి (22). అతడు దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతూ, కాలేజీ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. వినాయక చవితి ఉత్సవాల కోసం కాలేజీకి చెందిన సుమారు 20 నుండి 30 మంది విద్యార్థులు చందాలు పోగు చేసుకున్నారు. దొంతాన్‌పల్లి వద్ద ఓ ప్రైవేట్ స్థలంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు మంగళవారం సాయంత్రం విద్యార్థులంతా కలిసి మండపాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో ఆర్య కులకర్ణి మండపానికి మామిడి తోరణాలు కడుతున్నాడు. అయితే, అక్కడే ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు ఆర్యకు తగలడంతో అతడు తీవ్ర విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురయ్యాడు. గమనించిన తోటి స్నేహితులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. కానీ, దురదృష్టవశాత్తు మార్గమధ్యలోనే ఆర్య ప్రాణాలు విడిచాడు. ఆసుపత్రికి చేరుకునే సరికి అతడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సమా చారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉన్నత చదువుల కోసం వచ్చి, పండగ సంబరాల్లో ఉండగా కళ్లముందే స్నేహితుడు మృతి చెంద డంతో ఇక్ఫాయ్ కళాశాల విద్యార్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టణ ఉపాధి హామీ పథకం వెంటనే ప్రారంభించాలి

- విలీన గ్రామాల పేద కూలీలకు 150 రోజుల ఉపాధి కల్పించాలి....
- మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు CPM వినతి...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**



మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలతో పాటు జహీరాబాద్ పట్టణంలోని పేద కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని CPM డిమాండ్ చేసింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరింది. ఈ మేరకు మంగళవారం CPM జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. జహీరాబాద్ మున్సిపాలిటీలో ఐదు గ్రామాలను విలీనం చేసి పట్టణ ప్రాంతాలుగా పరిపాలనా హోదా మార్చినప్పటికీ, ఆయా గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల జీవన పరిస్థితుల్లో మాత్రం పెద్దగా మార్పు రాలేదన్నారు. విలీన గ్రామాల్లో పెద్ద సంఖ్యలో వ్యవసాయ కూలీలు, భూమిలేని పేదలు, అసంఘటిత కార్మికులు, రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలు ఉన్నాయని తెలిపారు.

**ఉపాధి అవకాశాలు కోల్పోతున్న పేదలు**

గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో అమలయ్యే ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవకాశాలను పేద కూలీలు కోల్పోతున్నారని మహిపాల్ అన్నారు. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలపై అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా పేదలకు ఉపాధి కల్పించే విధంగా ప్రత్యేకంగా పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ఎన్నికల హామీని అమలు చేయాలి**

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన 'అభయ హస్తం' మేనిఫెస్టోలో MGNREGAను 150 రోజుల ఉపాధి హామీతో విస్తరిస్తామని ప్రకటించిందని మహిపాల్ గుర్తుచేశారు. అలాగే పట్టణ ఉపాధి హామీ పథకం కింద కనీసం రోజుకు రూ.350 వేతనంతో 150 రోజుల ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కౌన్సిల్‌లో దీనిపై తీర్మానం చేసి, పట్టణంతో పాటు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లోని పేద కూలీలకు ఉపాధి హామీ పనులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోతే ప్రజల తరఫున ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని మహిపాల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో CPM నాయకులు సలీమొద్దీన్, మూతబీర్, బక్కన్నతో పాటు గ్రామస్తులు విశ్వనాథ్, శ్రీనివాస్, నాయక్ పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కాటమైసమ్మ బస్తీలో రూ.34 లక్షలతో నాలుగు రోడ్ల పనులు ప్రారంభం

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 15:**



మంగళవారం 277వ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాటమైసమ్మ బస్తీలో రూ.34 లక్షల వ్యయంతో నాలుగు రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలను హన్మంత్ రెడ్డి చొరవతో ఈ నూతన రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా 277వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి పనులను సందర్శించి, స్థానికులతో మాట్లాడారు. రోడ్డు పనులు పూర్తయితే బస్తీ ప్రజలకు రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి బస్తీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి ఎం.ఎల్.ఎ సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక

**కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 15:**

మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్లు గొల్ల అనిత శ్రీకాంత్, లంబాడి శంకర్ లు కొట్టాల బి ఆర్ ఎస్ సర్పంచ్ బాకీ సుమలత రవి ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కండువాలు కప్పుకొని బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ అధ్యక్షుడుసారా రామా గౌడ్, యువ నాయకుడు పోల నవీన్ కుమార్, సర్పంచులు అల్మాయిపేట ఎల్లం, నాయకులు వీరారెడ్డి, పద్మారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుంగ్ ఫూ కరాటే నేషనల్ ఛాంపియన్‌గా చుక్క మణిచరణ్

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 15:**

కుంగ్ ఫూ కరాటే నేషనల్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్న చౌటుప్పల్‌కు చెందిన చుక్క మణిచరణ్‌ను చౌటుప్పల్ పురపాలక చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ ఈరోజు పురపాలిక కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మణిచరణ్ భవిష్యత్తులో కూడా ఇదే తరహా ప్రతిభను కనబరుస్తూ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ ట్రోఫీలు గెలుపొందాలని, తన వృత్తిపరమైన రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి చౌటుప్పల్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు , చింతల ఉమామహేశ్వరి, పాక చిరంజీవి, కో-ఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల డివిజన్ పార్టీ నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు



- అందజేత ప్రభుత్వ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- పార్టీ కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండాలి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 15:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యేమల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పదవులను బాధ్యతగా స్వీకరించి పార్టీకి ప్రజలకు సేవచే సే అవకాశంగా భావించాలని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు ఇబ్ర హీంపట్నం నియోజకవర్గానికి చెందిన మంచాల యాచారం ఇబ్రహీంపట్నం అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆదిభట్ల తొర్రూర్ తుర్కయంజాల్ కొంగర కుంట్లూర్ పెద్దఅంబర్‌పేట్ ఆదిభట్ల డివిజన్లకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు ఆయన అభినందనలు తెలిపారు మంగళవారం సాయంత్రం తొర్రూర్‌లోని క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి గారితో కలిసి నూతన అధ్యక్షులకు ఆయన నియామకపత్రాలు అందజేశారు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతానికి నాయకులంతా ఐక్యంగా పనిచేస్తూ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి సూచించారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కార్యక్రమాలు గడపగడపకు తీసుకెళ్లాలని చెప్పారు ప్రత్యర్థులు చే స్తున్న ఆరోపణలను ఎక్కడికక్కడ ఎండ గట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్లు చిలుక మధుసూధన్‌రెడ్డి గురునాథ్ రెడ్డి పార్టీ నేతలు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ పాండురంగారెడ్డి భూపతిగల్లమహిపాల్ భాస్కరాచారి రాచర్ల వెంకటేశ్వర్లు కొత్తకుర్మ శివకుమార్ ధనరాజ్ గౌడ్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి ప్రేమకర్ రెడ్డి మం ఖాల దాసు జడల రవీందర్ రెడ్డి ఎద్మ నరేందర్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామకృష్ణ వీధిలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు..

**కూకట్ పల్లి సెప్టెంబర్ 15 వెలుతురు:**



వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో శ్రీ గణపతి వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ ఆర్కే యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గణపతి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డితో పాటు యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రోహిత్, రిత్విక్, డాక్టర్ క్రాంతి కుమార్, కళ్యాణ్, చంగల్ రెడ్డి, జి. ప్రసాద్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా సభ్యులు మంజుల, లక్ష్మి , అన్నపూర్ణ, సుభాషిని, సునీత, కరుణ తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన సుమారు 500 మంది భక్తులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు ఉత్సవాల్లో పాల్గొని గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందడంతో పాటు తీర్థప్రసాదాలను స్వీకరించారు. రామకృష్ణ వీధిలో భక్తి వాతావరణం నెలకొంది. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం 7:30 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

# ఆరుట్ల శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- 28వ సోమవారం అన్నదాన ప్రభువులు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ మాడపాకుల శ్రీనివాస్

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 15:**



మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సోమ వారం గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం28వసోమవారం అన్నదాన ప్రభువులు మదర్ గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నేరెళ్ల శంకర్ మాడపాకుల శ్రీనివాస్ ముందుగా కంఠమహే శ్వర దేవాలయంలో కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి డాక్టర్ నేరెళ్ల శంకర్ మాడపాకుల శ్రీ నివాస్ గౌడ సంఘం సభ్యులు అంతటి రాజుగౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్ కలిసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈకార్యక్రమంలో సుంకరి జంగయ్య గౌడ్ గురుస్వాములుకావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరి దాసు జీఎంకే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జి మణికంఠ మాడపాకుల యాదగిరి సుంకరి లచ్చయ్యగౌడ్ కాసుల జంగయ్య అంతటి వెంక టేష్ గౌడ్ బత్తుల సురేష్ గౌడ్ బుడిగల జంగయ్య జిలమోని శేఖర్ ముదిరాజ్ బుస్సురాజు ము దిరాజ్ చిందం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశం



- ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలి
- మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ హన్నాన్ జావేద్

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ హన్నాన్ జావేద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజనీ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రిలో ఉదయం వేళల్లో మాత్రమే వైద్యులు అందుబాటులో ఉంటున్నారనే ప్రజల ఫిర్యాదులపై సమావేశంలో చర్చించారు. జనాభా అధికంగా ఉన్న కోహిర్ మండలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉదయం, సాయంత్రం రెండు షిఫ్టుల్లో వైద్యులు ఓపీ సేవలు అందించాలని జావేద్ సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను తెలిపే నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలని, రోగులతో వైద్యులు, సిబ్బంది మర్యాదగా, ఆప్యాయంగా వ్యవహరించాలని కోరారు. ఆసుపత్రి భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డాక్టర్ రజనీ కోరారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బందికి రవాణా ఇబ్బందులు ఉన్నందున అదనపు బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడుతానని వైస్ చైర్మన్ హామీ ఇచ్చారు. సమావేశంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ముజఫర్ హుస్సేన్, కౌన్సిలర్ శిరీష రాణి, సామాజిక కార్యకర్త మహ్మద్ ఫిర్దౌస్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆళ్ల నాని తనకు యూత్ కాంగ్రెస్‌లో సహచరుడిగా ఎంతో చురుగ్గా పనిచేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యలపై నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో ఆయనతో కలిసి పనిచేశానని తెలిపారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవలందించిన ఆళ్ల నాని, ప్రజా జీవితంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని మంత్రి కొనియాడారు. .ఆళ్ల ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుడిని ప్రార్థించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఇంద్రాల నరసింహ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండ

- **ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రూ.1,57,500 ఆర్థిక సహాయం**
- **మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత**

**గుండాల, సెప్టెంబర్ 15 (వెలుతురు):**

ఇటీవల మరణించిన మరిపడిగ గ్రామానికి చెందిన ఇంద్రాల నరసింహ, తండ్రి మల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన రూ.1,57,500 ఆర్థిక సహాయం చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.నిరుపేద కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అధిక మొత్తంలో ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. మంజూరైన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేయడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇంద్రాల నరసింహ ఇటీవల మృతి చెందడంతో కుటుంబం విషాదంలో ఉన్న సమయంలో ప్రభుత్వం నుంచి అందిన ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంతమేర ఆర్థిక ఊరటనిచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ప్రజల కష్టాలను గుర్తించి, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమని నాయకులు అన్నారు. ముఖ్యంగా ఇంద్రాల నరసింహ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రూ.1,57,500 ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేకంగా కృషి చేయడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపడిగ గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబోయిన నరసింహ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మీనారాయణ, నాలుగో వార్డు సభ్యుడు అనంతల సోమయ్యతో పాటు బూడిద ఉప్పలయ్య, అనంతల రామ్మూర్తి, అనంతల రాములు, సింగారం రాజశేఖర్, డి. సత్యనారాయణ, వల్లాల దశరథ, లింగంపల్లి పరశురాములు, సింగారం బిక్షపతి, బోయిని సోమయ్య, యాదన్న, సత్తయ్య, ఇంద్రాల ఉప్పలయ్య, బండారు అంజయ్య, బోయిని అశోక్, సిరిపురం యాకన్న, ఇంద్రాల యాదయ్య, ఇంద్రాల నరసయ్య, ఇంద్రాల అంజయ్య, బొంగు నర్సయ్య, గూడెపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసోత్సవాల్లో తల్లులకు పోషకాహారంపై అవగాహన

- **చిన్నారులకు సమతుల ఆహారం అందించాలి: సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం**

**గుండాల, సెప్టెంబర్ 15 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల సందర్భంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాధాన్యత, చిన్నారుల ఆరోగ్యం, సమతుల ఆహారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహారం తీసుకోవాలన్నారు. చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా సమతుల ఆహారం అందిస్తూ వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, తండ్రులతో పాటు అంగన్వాడీ టీచర్లు జీ వాని, నిర్మల, ఆయాలు మంజుల, సుశీల పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్

- **యువతకు అండగా నిలిచిన కాళీ మంజుల ఆంజనేయులు**

**గుండాల, సెప్టెంబర్ 15 (వెలుతురు):**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విజయం సాధించిన అనంతరం నిలబెట్టుకుంటూ గంగాపురం గ్రామ సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో గ్రామ యువతకు ఇచ్చిన మాట మేరకు యువత కోసం పలు కార్యక్రమాలను చేపట్టి తన హామీలను అమలు చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగాపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రెబల్ స్టార్ యూత్‌కు వినాయక మండపాన్ని నిర్మించడంతో పాటు, సెవెన్ స్టార్ యూత్‌కు వినాయకుని వద్ద వినియోగించేందుకు సౌండ్ బాక్సులను అందించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంపై గ్రామ యువత, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా, విజయం సాధించిన తర్వాత వాటిని ఆచరణలో పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండటం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు యువతకు ప్రోత్సాహం అందించేందుకు సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు చేస్తున్న కృషిని పలువురు నాయకులు, యువకులు అభినందించారు. ఇచ్చిన మాటే తనకు హామీ.. ప్రజల సంక్షేమమే తన లక్ష్యం అన్నట్లుగా సర్పంచ్ ముందుకు సాగుతున్నారని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. యువతకు అవసరమైన సహకారం అందిస్తూ వారిలో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చంద్రగిరి వెంకన్న, పీఎస్ఎస్ డైరెక్టర్ దూదిగాని నాగరాజు, మాజీ సర్పంచ్ దారా సైదులు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందని యునాని వైద్య సేవలు

- **ఏడాది కాలంగా వైద్యుడు లేక ఇబ్బందులు పడుతున్న గుండాల మండల ప్రజలు**
- **డిప్యూటేషన్‌పై వెళ్లిన వైద్యుడిని తిరిగి నియమించాలని విజ్ఞప్తి**

**గుండాల, సెప్టెంబర్ 15 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న యునాని వైద్యశాలలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో మండల ప్రజలకు యునాని వైద్య సేవలు దూరమవుతున్నాయి. గతంలో ఈ వైద్యశాల ద్వారా ఎంతోమంది పేద, సామాన్య ప్రజలు వైద్య సేవలు పొందుతూ ప్రయోజనం పొందారు. ప్రస్తుతం వైద్యుడు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యునాని వైద్యశాల ప్రారంభమైనప్పటి నుంచి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించింది. వైద్యశాలలో ఒక డాక్టర్, ఫార్మసిస్ట్, అటెండర్‌ను ఏర్పాటు చేయడంతో ప్రతిరోజూ వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించేవారు. దీంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు యునాని వైద్యంపై నమ్మకంతో ఈ వైద్యశాలను ఆశ్రయించేవారు. అయితే గత సంవత్సరం కాలంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యుడు డాక్టర్ ఇన్నీసును ఇతర ప్రాంతంలోని వైద్యశాలకు డిప్యూటేషన్‌పై పంపించడంతో గుండాల యునాని వైద్యశాలలో వైద్యుడు లేకుండా పోయారు. దీంతో వైద్య సేవలు సక్రమంగా అందకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పేదలు, వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని వారు అంటున్నారు. గతంలో నిరంతరం వైద్యుడు అందుబాటులో ఉండటంతో తమ ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు పొందేవారమని, ప్రస్తుతం వైద్యుడు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రజలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడుతున్న వైద్యశాలలో వైద్యుడిని ఖాళీగా ఉంచడం సరికాదని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గుండాల మండల కేంద్రంలోని యునాని వైద్యశాలకు శాశ్వతంగా వైద్యుడిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. డిప్యూటేషన్‌పై పంపించిన వైద్యుడిని తిరిగి గుండాలకు తీసుకురావడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా అవసరమైన సిబ్బందిని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




### కలెక్టర్ స్పందించాలని విజ్ఞప్తి

గుండాల మండల ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి యునాని వైద్యశాలకు వెంటనే వైద్యుడిని నియమించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వైద్య సేవలు ప్రజల హక్కుగా భావించి, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్య కేంద్రాలను బలోపేతం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించి యునాని వైద్యశాలలో నిత్యం వైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటే మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

గుండాల మండల కేంద్రంలో ఇప్పటికైనా స్పందించి డిప్టేషన్ పై వెళ్లిన యునాని డాక్టర్లు వెంటనే తిరిగి గుండాల మండలంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నాం



పింగిలి విజయ్ భాస్కర్ రెడ్డి
గుండాల మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు

## గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు.. మోత్కూర్‌లో అధికారుల సమన్వయ సమావేశం

**మోత్కూర్, సెప్టెంబర్ 15, వెలుతురు :**

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య సమన్వయ సమావేశం నిర్వహించారు. నిమజ్జన ప్రాంతంలో సీసీ కెమెరాలు, విద్యుత్ లైటింగ్, బ్యారికేడ్లు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై అధికారులు చర్చించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. నిమజ్జన ప్రాంతంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు, నీటిలో నిమజ్జనం సమయంలో గజ ఈతగాళ్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. నిమజ్జన ప్రాంతంలో తగిన వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు, జనాల ను నియంత్రించేందుకు బ్యారికేడ్లు ఏర్పాటు చేయను న్నారు. ఈ సమావేశంలో మోత్కూర్ ఎంఆర్ఓ పి.జ్యోతి, సీఐ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారి భీముడు పాల్గొన్నారు.




## తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత బిఆర్ఎస్

- **బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్**

**నూతనకల్ సెప్టెంబర్ 15 (వెలుతురు):**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ప్రజలను హక్కున చేర్చుకొని గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో పాటు,గిరిజన బిడ్డలకు 6 శాతం ఉన్న రిజర్వేషన్లను10 శాతం కు పెంచిన ఘనత కెసిఆర్ గారి ది అని వారు అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి సెప్టెంబర్ 17 నాటికి 4 సంవత్సరాలు గడిచిన సందర్భంగానూతనకల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరుల సమక్షంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17, గురువారం రోజున మండలంలోని అన్ని గిరిజన తండాలలో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్,మాజీ జడ్పీటీసీ గుగులోతు నర్సింగ్ నాయక్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చూడి లింగారెడ్డి,సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్, గాడుదల లింగరాజు యాదవ్, జటంగి సరిత కృష్ణ యాదవ్, గుగులోతు కోటేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు వస్త్రం నాయక్, హనుమంతు నాయక్, మురగుండ్ల సైదులు, విద్యాసాగర్, విజయ్ కుమార్, మధు, మహేష్,నాగు నాయక్, వీరు యాదవ్, గణేష్, మల్లయ్య, రవీందర్ రెడ్డి, యాకయ్య, వెంకన్న, మధుకర్, మండల పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ విద్యార్థి యువజన, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలి

**మునుగోడు, సెప్టెంబర్ 15 (వెలుతురు ):**

గణనాథుడి ఆశీస్సులతో వెలగలగూడెం గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు మేకల శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామంలో శ్రీహనుమాన్ యూత్ అసోసియేషన్, కౌండిన్య యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఐక్యతతో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురిగి రవి, వార్డు సభ్యులు దాం రామకృష్ణ, ఈదులకంటి సైదులు, బక్క శైలజ భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు సురిగి లింగస్వామి, యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ధాన్య లక్ష్మి ఒడిలో లంబోదరుడు.. రామకోటి రామరాజు వినూత్న కళారూపం

వినాయక చవితి సందర్భంగా భక్తికి సృజనాత్మకతను జోడిస్తూ నవధాన్యాలతో రూపొందించిన గణపయ్య చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ వినూత్న గణపతి చిత్రాన్ని తీర్చిదిద్దారు.వివిధ రంగులు, ఆకృతులతో రూపొందించే వినాయక చిత్రాలకు భిన్నంగా.. మన సంప్రదాయానికి ప్రతీకలైన నవధాన్యాలను ఉపయోగించి విఘ్నేశ్వరుడి రూపాన్ని రూపొందించారు.మూడు రోజులపాటు శ్రమించి, భక్తి శ్రద్ధలతో ఈ చిత్రాన్ని తయారు చేసినట్లు రామరాజు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా వివిధ రకాల భగవంతుని చిత్రాలను వినూత్న పద్ధతుల్లో రూపొందిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు రామకోటి రామరాజు చెప్పారు. ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో, కొత్త తరహాలో దేవతా చిత్రాలను రూపొందిస్తూ ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నానని తెలిపారు.సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి రూపాన్ని నవధాన్యాలతో రూపొందించడం ద్వారా భక్తితో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన కల్పించాలన్నదే తన ఉద్దేశమని రామరాజు పేర్కొన్నారు. నవధాన్యాలతో రూపొందించిన ఈ గణపయ్య చిత్రం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



**వీడియో చూడండి..**

**మరిన్ని తెలంగాణ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.**

## మరోసారి మానవత్వం చాటుకుని 2 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 15:**

సోమవారం రోజున తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామం లో మాజీ సర్పంచ్ భీరం నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక నాయకులు బొమ్మ గాని రవి మునుగోడు ఏమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసువెళ్లడంతో వారు వెంటనే స్పందించి దయా హృదయంతో వెంటనే 2,00,000 /- రూపాయలు హార్థిక సహాయం పంపించడం జరిగింది. వారు పంపిన ఆర్థిక సహాయాన్ని వారి అను చరులు నర్సిరెడ్డి కుటుంబానికి అందజేయడం జరిగింది.





## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ చేతుల మీదుగా "డింపుల్ కిరాణా & ఫ్యాన్సీ జనరల్ స్టోర్" ప్రారంభం

**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 15:**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో "డింపుల్ కిరాణా & ఫ్యాన్సీ జనరల్ స్టోర్"ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి షాపు యజమాని కొమ్మడబోయిన రంజిత్‌కు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఈ వ్యాపారం దిగ్విజయంగా సాగి, యజమానికి మంచి లాభాలు తేవాలని , గ్రామస్తులకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యాపార నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఏర్పుల సునీత కుమారస్వామి, తండ సంపత్, జెనిగల అనిల్,జీజుల వరలక్ష్మి సందీప్, సోమ మోహన్, అల్లి రమేష్, నల్లగొండ ప్రభాకర్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా బీజేపీ భారీ 'తిరంగా ర్యాలీ'



- సెప్టెంబర్ 17ను అధికారికంగా 'విమోచన దినోత్సవం'గా నిర్వహించాలి...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు. సాయిని మల్లేశం

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 15:**

తెలంగాణ రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ 'తిరంగా బైక్ ర్యాలీ' నిర్వహించారు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో గీతాభవన్ నుండి ప్రారంభమైన ఈ తిరంగా ర్యాలీ... కమాన్ సర్కిల్, ధోభివాడ, ఎల్ఐసి ఆఫీస్, భగత్ సింగ్ విగ్రహం చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున త్రివర్ణ పతాకాలు చేతబూని భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేశారు.ర్యాలీ అనంతరం బీజేపీ జిల్లా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం , నాయకులు నేరుగా కలెక్టరేట్‌కు చేరుకొని సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

**సెప్టెంబర్ 17 'ప్రజా పాలన దినోత్సవం' దేనికి?.. విమోచన దినోత్సవమే అధికారికంగా జరపాలి: సాయిని మల్లేశం**

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం'గా మార్చడాన్ని సాయిని మల్లేశం తప్పుపట్టారు. నిరంకుశ రజాకార్ల పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన చారిత్రక దినమైన సెప్టెంబర్ 17ను, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవంగా' నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారిక వేడుకల నిర్వహణలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. విమోచన దినోత్సవం నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ఇబ్బంది ఏంటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రజాకర్ వారసుల పార్టీ కి భయపడి విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాలు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం ను గుర్తించి ప్రతి ఏటా అధికారికంగా కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేని స్థితిలో ఎందుకు ఉందో తెలంగాణ ప్రజలకు, సమాజానికి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ , మేయర్ కోలగాని శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వై సునీల్ రావు , బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , సీనియర్ నాయకులు కన్నెబోయిన ఓదెలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనకొండ నాగేశ్వర్ రెడ్డి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ కార్పొరేటర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష, ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శిలు చేపూరి సత్యం, సిహెచ్ నరసింహ రాజు , దండు కొమరన్న , వైద రామానుజం ,కార్పొరేటర్ లు మాసం గణేష్, తోట అనిల్ ఎన్నం ప్రకాష్, మునీందర్ , ఏపీపీ చంద్ర , శ్రీనివాస్ , నాంపల్లి శ్రీనివాస్, సోమిడి వేణు ప్రసాద్ , మీడియా కన్వీనర్ కట్కం లోకేష్ ,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లు బొంతల కల్యాణ్ చంద్ర, ఊగిలే సుధాకర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి , ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు , వివిధ మోర్చల జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ ,ఆకుల రాజేందర్, మోతే గంగా రెడ్డి, శ్రీనివాస్ నాయక్ , మండల అధ్యక్షులుజాడి బాలరెడ్డి ,తణుకు సాయికృష్ణ, పాదం శివరాజ్, సంతోష్, కంది రాజిరెడ్డి ,చింతం శ్రీనివాస్, అవదుర్తి శ్రీనివాస్ , బత్తిని నరేష్ ,పేర్కా శ్రవణ్ ముత్యాల జగన్ రెడ్డి , శశికాంత్ యువ మోర్చ జిల్లా నాయకులు, బీజేపీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు ఇస్తాం

- జర్నలిస్టులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 15 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాల పట్టాలు అందించి, ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇండ్ల స్థలాలు రాని జర్నలిస్టులు ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమందికి ఇండ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, వారికి ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి



ఉందని సంజీవరెడ్డి తెలిపారు. ఇండ్ల స్థలాల పట్టాల విషయంలో ఎవరి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పారదర్శకంగా ప్రక్రియ చేపట్టి, అర్హులకు స్థలం కేటాయించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేలా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 15:**

కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత విఘ్నేశుడికి శాస్త్రోక్తంగా పూజలు చేసి, తొలి పూజలందుకున్న దేవుడికి భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విఘ్నహర్తుడైన గణనాథుని ప్రార్థించారు.అనంతరం ప్రజలందరికీ బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం హృదయపూర్వక వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, బండి సంపత్ కుమార్, కార్పొరేటర్ బండ రమణారెడ్డి , రమేష్ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు పార్లమెంట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ సునితా లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 15:**

కౌడిపల్లి మండల పరిధిలో ని దేవుల తాండ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు సారా రామా గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పోల నవీన్ కుమార్, సర్పంచ్ అల్మాయిపేట ఎల్లం, మాజీ ఎంపీపీ



రాజు నాయక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 15:**

తొమ్మిది రోజులపాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు ఆలేరు పట్టణంలో వాడ వాడల వివిధ రూపాలలో ఉత్సవ కమిటీ సభ్యులు నిలిపారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, ఎస్ హెచ్ ఓ లు ఉదయ్ కిరణ్, ఎన్ వినయ్ కుమార్ ముందస్తుగానే తెలపడంతో పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నిబంధనలను మేరకు ప్రారంభించారు.



# పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా.. మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన కార్పొరేటర్ మాసం గణేష్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 15:**

వినాయక చవితి వేడుకలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని కోరుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ స్థానిక డివిజన్ ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన రంగులు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారయ్యే విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు తీవ్రంగా కలుషితమవుతున్నాయని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొంటూ, పండుగను



ప్రకృతికి హాని కలగకుండా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి విగ్రహాలను స్వీకరించారు.

# మాడిగిలో ఉచిత కంటి వైద్య శిబిరం

- గ్రామీణ ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించడమే లక్ష్యం...
- మాడిగి సర్పంచ్ అర్షద్ జామా పటేల్...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో వేలేమేఘన ఐ హాస్పిటల్, బీదర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా మొగడం పల్లి మండలం మాడిగి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పలువురు ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు సమస్యలు, ఇతర కంటి సంబంధిత ఇబ్బందులను గుర్తించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, సూచనలు అందించారు. కంటి చూపు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాడిగి గ్రామ సర్పంచ్ అర్షద్ జామా పటేల్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు భవిష్యత్‌లో కూడా ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిబిల్ మిశ్రాంకర్, ఉప సర్పంచ్ బి. సవిత రంగారెడ్డి, వార్డు సభ్యులు, వేలేమేఘన ఐ హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కూతురు పుట్టిన రోజు సందర్భంగా స్కూలు పిల్లలకు బ్యాగుల పంపిణీ

- సర్పంచ్ శివ లీల సతీష్

**కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 15:**

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ వారి కుమార్తె హర్షిక, పుట్టిన రోజు సందర్భంగా వెల్మకన్న గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరోజ, మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా,ఉప సర్పంచ్ ప్రభు, రవి సాగర్ వార్డు సభ్యులు వహీదా బేగం, రజాక్, కుమ్మరి చంద్రకళ, వెంకటేశం, గణేష్, శత్రు, వడ్ల



నాగభూషణం, అబ్దుల్, అశోక్, సాయి గౌడ్ నలువాల సతీష్ కుమార్, వెంకటేశం, కుమ్మరి శ్రీనివాస్, రెడ్డి వెంకటయ్య, జంగిటి వెంకటేశం, గుడ్సాబ్ నలువాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైరవిహారం.. ప్రజల ప్రాణాలకు ముప్పు!

- కుక్కల బెడదకు వెంటనే చెక్ పెట్టాలి...
- మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ వినతి...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పెరిగిపోతున్న వీధి కుక్కల బెడదపై 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, చిన్నారులు కుక్కల దాడులకు గురై గాయపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొంటూ మున్సిపల్ కమిషనర్ జి.ప్రభాకర్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల సంఖ్య భారీగా పెరిగిందని, ముఖ్యంగా రాత్రివేళల్లో ఒంటరిగా వెళ్లేందుకు ప్రజలు



భయపడుతున్నారని తెలిపారు. చిన్నారులు, వృద్ధులు కుక్కల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని కుక్కల నియంత్రణకు తక్షణమే చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ డిమాండ్ చేశారు.వినతిపై కమిషనర్ జి.ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నవ సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర వెలకట్టలేనిది

- నగర అభివృద్ధికి ఇంజనీర్లే వెన్నెముక: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 15:**

భారతదేశ సాంకేతిక పితామహుడు, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఇంజనీర్స్ డే వేడుకలను కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై సర్ ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, నగర అభివృద్ధికి ఇంజనీరింగ్ విభా గమే వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ కరీంనగర్‌ను ఆధునిక, సుందర, సౌకర్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ఇంజనీ ర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

**మౌలిక వసతుల పనులు వేగంగా పూర్తి చేయాలి:**

నగరంలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పైప్‌లైన్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

**స్మార్ట్ సిటీ లక్ష్యాల సాధనకు కృషి:**

కరీంనగర్‌ను ఆధునిక సాంకేతికతతో కూడిన



సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ఇంజనీరింగ్ విభాగం కీలక పాత్ర పోషించాలని అన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**ప్రజాధనానికి పూర్తి న్యాయం చేయాలి:**

ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి కోసం సద్వినియోగం కావాలని మేయర్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి పనిని పారదర్శకంగా, నాణ్యతతో, ప్రజలకు ఉపయోగపడే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మేయర్ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బందికి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. సర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎస్ఈ, ఈఈలు, డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి: సీఐ వెంకటయ్య

- వార్తా కథనం — సెట్ చేసిన రూపం:

**కోదాడ, వెలుతురు సెప్టెంబర్ 15:**

సెప్టెంబర్ 19న కోదాడ పట్టణంలోని సి.సి. రెడ్డి కాన్వెంట్ హాల్‌లో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశులుతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటయ్య మాట్లాడుతూ.. జాబ్‌మేళాకు హాజరయ్యే విద్యార్థులు kodadmegajob-mela.com వెబ్‌సైట్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం ప్రతి అభ్యర్థికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌తో కూడిన అక్నాలెడ్జ్‌మెంట్ అందుతుందని తెలిపారు.ఒక్కో అభ్యర్థి గరిష్టంగా ఐదు కంపెనీల ఇంటర్వ్యూలకు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు అక్నాలెడ్జ్‌మెంట్ ప్రింట్‌తో పాటు ఐదు సెట్ల జిరాక్స్ బయోడేటా ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. జాబ్‌మేళా ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుందని సీఐ తెలిపారు.

## బస్తీ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

- వైద్యాధికారులు సిబ్బంది సమయ పాలన పాటించాలి
- ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి
- నాని కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే, స్క్రీనింగ్, ఫాలో అప్ ప్రతిరోజు చేయాలి
- దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అన్ని రకాల మందులు అందించాలి.
- డా.పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి , హైదరాబాద్ .

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**
మంగళవారం రోజున గోల్కొండ క్లస్టర్ పరిధిలోని కార్వాను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుడి మల్కాపూర్ పరిధిలోని హిల్ కాలనీ బస్తీ దవఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా DM&HO గారు హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు , పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అం



టువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, జూలై నెల డెంగ్యూ మాసమైనందు వలన మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో డా. మురళీధర్ గోల్కొండ క్లస్టరు సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్,వైద్యాధికారులు, సిబ్బంది హాజరైనారు.



## 5వ జాతీయ కుంగ్ ఫు, కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో హయత్ నగర్ టైగర్స్ కుంగ్ ఫు విద్యార్థుల ఘన విజయం

**భువనగిరి వెలుతురు సెప్టెంబర్ 15:**
5వ జాతీయ కుంగ్ ఫు, కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ – 2026 పోటీలు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరిలోని శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలను టైగర్స్ కుంగ్ ఫు కరాటే స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో, అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో హయత్ నగర్ కు చెందిన మాస్టర్ ముసు కుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు.

**కుంగ్ ఫు , కటాస్ విభాగాల్లో:**

- 20 మంది విద్యార్థులు – గోల్డ్ మెడల్స్
- 8 మంది విద్యార్థులు – సిల్వర్ మెడల్స్
- 7 మంది విద్యార్థులు – బ్రాంజ్ మెడల్స్ సాధించారు.





అదేవిధంగా అండర్–12 బాలికల స్పారింగ్ విభాగంలో వి. శ్రీనిధి గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించి ప్రత్యేక ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలను కూడా నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. మార్షల్ ఆర్ట్స్ ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యం, స్వీయ రక్షణ వంటి నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటేనే భవిష్యత్తులో సమాజంలో చురుకుగా, ఆత్మవిశ్వాసంతో జీవించగలుగుతారని అన్నారు.ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మాస్టర్ శివ గౌడ్ అభినందించారు.



## దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలని బషీర్ బాగ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

- ఓబీసీలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రతి కులానికి ఒక ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించాలి.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**
దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలని ఈ రోజు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బషీర్ బాగ్ చౌరస్తాలో దగ్ధం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా జరిగే జనగణలో ఓబీసీలను లెక్కిస్తామని చెప్పి మాట మార్చడం



ఎంతవరకు సబబు అన్నారు. జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను లెక్కిస్తానికి మాత్రం వెనుకడుగు వేయడం సరియైనది కాదన్నారు. ఎవరి జనాభా ఎంతో తేలితేనే వారికి వారి జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కుతుందని అందుకనే కచ్చితంగా ఓబీసీ జనాభా లెక్కల వివరాలు ఉండాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ విక్రం కనకాల శ్యామ్ నరేష్ ప్రజాపతి పానుగంటి విజయ్ గూడూరు భాస్కర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టితో మహా గణపతి.. ఆరో తరగతి చిన్నారి అద్భుత సృష్టి!

**జహీరాబాద్, సెప్టెంబర్ 15:**
వినాయక చవితి అంటే కొత్త విగ్రహం కొనుక్కొచ్చి పూజలు చేయడం మాత్రమే కాదు.. మన చేతులతోనే పర్యావరణహిత గణపతిని తయారు చేసుకోవచ్చని ఓ ఆరో తరగతి చిన్నారి నిరూపించాడు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్ కాలనీకి చెందిన విద్యార్థి నితిన్ దేవదాసి తయారు చేసిన మట్టి వినాయక విగ్రహం ఇప్పుడు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా మారింది.రాచన్నపేట్ కాలనీకి చెందిన నితిన్ దేవదాసి శాంతి నికేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. వినాయక చవితి సందర్భంగా విగ్రహం కొనుగోలు చేయకుండా.. తన సృజనాత్మకతకు పదును పెట్టి స్వచ్ఛమైన మట్టితో దాదాపు రెండు అడుగుల ఎత్తైన వినాయక విగ్రహాన్ని స్వయంగా తయారు చేశాడు.విగ్రహాన్ని పరిశీలిస్తే చిన్నారి చేసిన పనితనం స్పష్టంగా కనిపిస్తోంది. గణపతి ఆకృతి, ముఖ కవళికలు, అలంకరణలో చూపిన శ్రద్ధ ఆకట్టుకుంటున్నాయి. చిన్న వయసులోనే ఇంత చక్కటి విగ్రహాన్ని తయారు చేయడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## 6 సార్లు మొరపెట్టుకున్నా కదలని టౌన్ ప్లానింగ్ అధికారులు - ఆందోళనలో కాలనీ వాసులు



**యాప్రాల్ వెలుతురు సెప్టెంబర్ 15:**
యాప్రాల్ లోని CBR కృష్ణవేణి ఎస్టేట్స్ లో నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న ఒక టీ స్టాల్ తొలగించాలని ఏకంగా ఆరు సార్లు మొరపెట్టుకున్నా పోలీసులు, టౌన్ ప్లాన్నింగ్ అధికారులు కనికరించడం లేదని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రశాంతమైన కాలనీలో టీ స్టాల్ నిర్వహణ తో మద్యం బాబుల ఆగడాలు మితిమీరుతున్నాయని వాపోతున్నారు. టీ పేరుతో ఎక్కడినుండో పెద్ద పెద్ద కార్ల తో నగరం నలుమూలలనుండి అమ్మాయిలతో వచ్చి మద్యం, సిగరెట్లు సేవిస్తూ కాలనీ వాసులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ టీ స్టాల్ నిర్వహణతో రోడ్డు కు అడ్డంగా కార్లు, బైక్ లు నిలుపుతూ ఇళ్ల ముందే మూత్ర విసర్జన చేస్తున్నారని దాంతో పిల్లలు స్త్రీలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నివాస ప్రాంతమైన కాలనీలో విరుద్దంగా వెలసిన ఈ టీ స్టాల్ వెంటనే తొలగించాలనై కాలనీ వాసులు కోరుతున్నారు. ఒక ప్రక్కన ప్రశాంతంగా ఉండే కాలనీలో పగలు రాత్రి తేడా లేకుండా యువత రోడ్లకు అడ్డంగా సిగరెట్, మద్యం తాగుతూ అటు వైపు వెళ్లాలంటేనే వణుకు పుట్టిస్తున్నారని వాపోయారు. ఈ స్టాల్ వాళ్ళ స్త్రీలు, వృద్దులు వాకింగ్ మానేశారని, పిల్లలు ఆడుకోవడం మానేసి ఇంట్లోనే ఉండాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రజా వాణి లో అలాగే పోలీసు కమీషనర్ కు మొరపెట్టుకున్నా కాలనీ వాసుల గోడు వినడం లేదని, ఏదైనా అవాంఛనీయ సంగటనలు జరిగితే ఎవరు బాద్యులని ప్రశ్నిస్తున్నారు. మద్యం సీసాలు రోడ్లపై వేయడం, మూత్ర విసర్జనతో పచ్చని కాలనీలో భయం పుట్టిస్తున్నారని ఆవేదన బ్యాకతం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసులు, స్థానిక నాయకులు స్పందించి కాలనీ మధ్యలోని టీ స్టాల్ ను తొలగించి కాలనీ వాసులను కాపాడాలని కోరుతున్నారు.

## సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాల్సిందే.. బీజేపీ డిమాండ్

- రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 15:**
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని పద్మ వంశీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ విమోచన దినం (సెప్టెంబర్ 17) పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశానికి ఆగస్టు 15, 1947లో స్వాతంత్ర్యం వస్తే, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు సెప్టెంబర్ 17, 1948లో విముక్తి లభించిందని వక్తలు గుర్తుచేశారు. గత ప్రభుత్వం అలాగే ఇప్పుడున్న ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి, ఇంతవరకు ఆచరణలో పెట్టకపోవడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. ఎందరో త్యాగధనుల మహనీయుల సంకల్పంతో సిద్ధించిన ఈ చారిత్రక దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ ప్రజలందరూ తమ తమ వీధుల్లో ఘనంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పలువురు



పట్టణ అధ్యక్షులు కదారి కల్పన ఐలయ్య యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు: దూడలు బిక్షం గౌడ్ ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్ కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకుని మల్లేశం సీనియర్ నాయకులు & ఇతర ప్రముఖులు రమణ, గోని శంకర్, ముత్యాల భూపాల్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, భవనం మధుసూదన్ రెడ్డి, రెక్కల సుధాకర్ రెడ్డి, కట్ట కృష్ణలతో పాటు సర్పంచ్‌లు తంగళ్ళ వెంకటేశం, బత్తుల జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

## భద్రాచలం గంజాయి కేసుపై సమగ్ర విచారణ జరపండి



- తీవ్ర అవినీతిలో కూరుకు పోయిన ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్
- అక్రమ పోస్టింగులపై కూడా విచారణ జరపాలి
- విజిలెన్స్ డీజీ చౌహాన్ గారికి రాచాల ఫిర్యాదు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**
ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అవినీతి అక్రమాలపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ బీఆర్కే భవన్లో విజిలెన్స్ & ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ డి ఎస్ చౌహన్ గారిని కలిసి ఫిర్యాదు చేశారు.



అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం గంజాయి కేసు వ్యవహారంలో ఫోర్జరీ సంతకాల కేసులో...ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ కేవలం డబ్బులే పరమావధిగా దొంగలకు సపోర్ట్ చేయడం జరిగిందన్నారు.ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు ఇద్దరిపై కేసు నమోదుచేసి సీఐకి అప్పగించారని గుర్తు చేశారు. ఈ వ్యవహారంలో కేవలం ఒక్కరిని మాత్రమే నిందితుడిగా చూపించి ఎన్ఫోర్స్మెంట్ అధికారుల సంతకాలు సైతం ఫోర్జరీ చేసిన సిఐని కేవలం సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని, మరి ఫోర్జరీ సంతకం చేసిన సీఐపై ఎందుకు క్రిమినల్ కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఇటీవల జరిగిన ఎక్సైజ్ సిఐ, ఎస్ఐ బదిలీల వ్యవహారంలో దాదాపు రూ. 50 కోట్ల అవినీతికి పాల్పడ్డాదని తెలిపారు.బదిలీల వ్యవహారంలో ఎలాంటి ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా లంచాలు ఇచ్చిన వారికి మాత్రమే మంచి మంచి పోస్టింగులు ఇచ్చారని విమర్శించారు.ఎక్సైజ్ శాఖలో అవినీతి రాజ్యమేలుతున్న కూడా ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారని విస్మయం వ్యక్తం చేశారు.కేవలం విమర్శలు చేశారనే కారణంతో కేబినెట్ మంత్రిని బర్తరఫ్ చేసిన ముఖ్యమంత్రికి ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న అవినీతి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ను వెంటనే ఆంధ్ర ప్రాంతానికి సాగనంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు దివాకర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- సమీక్ష సమావేశానికి హాజరైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, విద్యారంగ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి వెనుకాడబోమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద, బహుజన వర్గాల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమక్షానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరయ్యారు. సంక్షేమ పథకాల అమలు, గురుకులాల నిర్వహణ, విద్యా మౌలిక వసతులు, స్వయం ఉపాధి, స్కాలర్‌షిప్‌లు, స్టడీ సర్కిళ్లు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత పదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం యువశక్తిని నిర్వీర్యం చేసిందని, సంక్షేమ శాఖల కార్పొరేషన్ల ద్వారా యువతకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, రాజీవ్ యువ వికాసం పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించామని చెప్పారు. నవంబర్ 19 నుంచి లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల కోసం తొలి విడతగా రూ.లక్ష వరకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 19న రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని, రూ.లక్షలోపు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తొలి విడతలో యూనిట్లు మంజూరు చేయాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను కార్యాలయాల్లోనే స్వీకరించాలని, ఎంపిక ప్రక్రియను కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

**గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాల వంటశాలలు**

రెసిడెన్షియల్ పాఠశాలల కోసం కేంద్రీకృత యంత్రాల వంటశాలలు ఏర్పాటు చేసే ప్రతిపాదనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిత్యం శుభ్రమైన, నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలల్లో కేంద్రీకృత యంత్రాల వంటశాలలు ఏర్పాటు చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆధునిక వంటశాలల నిర్వహణ, యంత్రాల కొనుగోలు కోసం బడ్జెట్‌లో ఇప్పటికే రూ. 25 కోట్లను కేటాయించినట్లు గుర్తుచేశారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.పాఠశాల విద్య పూర్తి చేసుకున్న అనంతరం విద్యార్థులు ఉన్నత చదువుల్లో స్థిరపడ్డారా? ప్రతిష్టాత్మక ఉద్యోగాలు సాధించారా? లేక ఆర్థిక, సామాజిక కారణాల వల్ల మధ్యలోనే చదువును ఆపేసి డ్రాపౌట్స్‌గా మిగిలిపోయారా? ఈ విద్యాసంస్థలు అందించిన విద్య, వసతుల ద్వారా విద్యార్థుల జీవితాల్లో వచ్చిన మార్పులను అంచనా వేయడానికి "సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్" (CESS) తో అధ్యయనం చేయించి డిటైల్డ్ రిపోర్టు తయారు చేయించాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టే అంశాన్ని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందించేలా పాఠశాలల నిర్మాణం, మౌలిక వసతులపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ సెక్రెటరి విజయేంద్రబోయి, ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రెటరి సంతోష్ , ఎస్సీ కార్పోరేషన్ వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదంలో జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- **తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్క యాదగిరి**
- **గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రత**

గణేష్ మండపం తాత్కాలిక నిర్మాణమైనప్పటికీ, అక్కడ వందల మంది భక్తులు సంచరిస్తారు. వర్షం, తడి నేల, ఇనుప నిర్మాణాలు, అలంకరణలు, అధిక విద్యుత్ లోడ్ కారణంగా చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయంగా మారుతుంది. అందువల్ల క్రింది విధానాన్ని తప్పనిసరిగా పాటించాలి.

### 1. విద్యుత్ సరఫరా ఎలా తీసుకోవాలి?

సంబంధిత డిస్కం—TGSPDCL/TGNPDCL స్థానిక సెక్షన్ కార్యాలయంలో నమోదు చేసుకుని అధికారిక తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి. విద్యుత్ స్తంభం నుంచి హుక్ వేయడం, ఇంటి మీటర్ నుంచి పొడవైన వైరు లాగడం, పక్క దుకాణం నుంచి అనధికార కనెక్షన్ తీసుకోవడం చేయకూడదు. లైట్లు, ఫ్యాన్లు, సౌండ్ సిస్టమ్, ఏసీలు, మోటార్లు, అన్నదాన పరికరాలు మొదలైన వాటి మొత్తం లోడ్‌ను ముందుగానే లెక్కించాలి. మొత్తం అంచనా లోడ్‌పై కనీసం 20–25% అదనపు సామర్థ్యం ఉండేలా కేబుల్, మెయిన్ స్విచ్, MCB/MCCB ఎంపిక చేయాలి.మూడు ఫేజ్ సరఫరా ఉంటే మూడు ఫేజ్‌లలో లోడ్ సమానంగా విభజించాలి.

ప్రస్తుత CEA భద్రతా నియమాల ప్రకారం విద్యుత్ పరికరాలు సరైన సామర్థ్యం కలిగి ఉండాలి; BIS/IEC ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి; ఎర్త్ లీకేజీ నుంచి రక్షణకు RCD ఉపయోగించాలి. CEA Electrical Safety Regulations, 2023

### 2. వైరింగ్ ఎవరితో చేయించాలి?

మండపం వైరింగ్‌ను సాధారణంగా వైర్లు కట్టగల వ్యక్తితో చేయించకూడదు. తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ లైసెన్సింగ్ బోర్డు గుర్తింపు పొందిన లైసెన్స్‌డ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో చేయించాలి. పని చేసే వ్యక్తికి చెల్లుబాటు అయ్యే వైర్‌మన్ పర్మిట్ ఉండాలి. వైరింగ్‌ను పర్యవేక్షించే వ్యక్తికి సంబంధిత సూపర్వైజర్ కాంపిటెన్సీ సర్టిఫికెట్ ఉండాలి.కాంట్రాక్టర్ లైసెన్స్, వైర్‌మన్ పర్మిట్, సూపర్వైజర్ సర్టిఫికెట్ గడువు ముగియలేదని పరిశీలించాలి.పని పూర్తయిన తర్వాత ఇన్సులేషన్ టెస్ట్, ఎర్త్ కంటిన్యుటీ, పోలారిటీ, ఎర్త్ లూప్ ఇంపెడెన్స్, RCCB ట్రిప్పింగ్ పరీక్షలు చేయించి రాతపూర్వక టెస్ట్ రిపోర్టు తీసుకోవాలి.

### 3. ఉపయోగించాల్సిన వైరింగ్ పరికరాలు

**పరికరం**

ఉండాల్సిన లక్షణం విద్యుత్ కేబుల్స్ BIS/ISI గుర్తింపు కలిగిన కాపర్ FR/FRLS, 1.1 kV గ్రేడ్; బయట వినియోగానికి తగిన షీత్‌డ్ కేబుల్

**ప్రధాన డిస్ట్రిబ్యూషన్ బోర్డు**

లాక్ చేయగల IP65 వెదర్‌ప్రూఫ్ బాక్స్

**మెయిన్ స్విచ్**

సింగిల్ ఫేజ్‌కు DP, త్రీ ఫేజ్‌కు 4-Pole ఐసోలేటర్/MCCB

**ఎర్త్ లీకేజీ రక్షణ**

గరిష్ఠంగా 30 mA RCCB లేదా ప్రతి సర్క్యూట్‌కు 30 mA RCBO

**ఓవర్‌లోడ్ రక్షణ**

లోడ్‌కు తగిన MCB/MCCB

సర్జ్ రక్షణ మెయిన్ DBలో Type-2 SPD ఏర్పాటు చేయడం మంచిది.

**ప్లగ్—సాకెట్లు**

హెవీ డ్యూటీ, ఎర్త్ పిన్ కలిగిన IP44/IP67 ఇండస్ట్రియల్ రకం

**జాయింట్ బాక్సులు**

IP65 వెదర్‌ప్రూఫ్ జంక్షన్ బాక్సులు, కేబుల్ గ్లాండ్లు

టెర్మినేషన్లు సరైన లగ్స్, ఫెరూల్స్, టెర్మినల్ బ్లాక్స్, క్రింపింగ్

**ఎమర్జెన్సీ లైటింగ్**

బ్యాటరీ ఆధారిత ఎమర్జెన్సీ లైట్, EXIT సూచికలు

అగ్నిమాపక పరికరాలు DB దగ్గర $CO_2$ లేదా ABC/DCP ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ పాత వోల్టేజ్ ఆపరేటెడ్ ELCBల బదులు ప్రస్తుత ప్రమాణాలకు అనుగుణమైన RCCB/RCBO ఉపయోగించాలి. RCCB ఎర్త్ లీకేజీ నుంచి మాత్రమే రక్షిస్తుంది; ఓవర్‌లోడ్, షార్ట్ సర్క్యూట్ రక్షణకు MCB/MCCB కూడా తప్పనిసరి.

### 4. సరైన విద్యుత్ పంపిణీ విధానం

విద్యుత్ సరఫరా క్రమం సాధారణంగా ఇలా ఉండాలి:

డిస్కం తాత్కాలిక కనెక్షన్ → మీటర్ → మెయిన్ ఐసోలేటర్/MCCB → SPD → 30 mA RCCB/RCBO → ప్రత్యేక సర్క్యూట్ MCBలు → లైట్లు/ఫ్యాన్లు/సౌండ్/ఇతర లోడ్లు లైటింగ్, సౌండ్ సిస్టమ్, ఫ్యాన్లు, సాకెట్లు, అన్నదాన పరికరాలకు వేర్వేరు సర్క్యూట్లు ఏర్పాటు చేయాలి. ఒక్క మల్టీప్లగ్ లేదా ఎక్స్‌టెన్షన్ బాక్స్‌కు అనేక పరికరాలు కలపకూడదు. కేబుల్ సైజును కేవలం లోడ్‌ను బట్టి కాకుండా దూరం, వోల్టేజ్ డ్రాప్, పరిసర ఉష్ణోగ్రత, కేబుల్స్ గుంపుగా వేయడం వంటి అంశాలను పరిశీలించి కాంట్రాక్టర్ నిర్ణయించాలి. ఫేజ్, న్యూట్రల్, ఎర్త్ వైర్లను విడివిడిగా స్పష్టంగా గుర్తించాలి. ఎర్త్ వైర్‌ను న్యూట్రల్‌గా లేదా న్యూట్రల్‌ను ఎర్త్‌గా ఉపయోగించకూడదు. మండపంలోని DB దగ్గర న్యూట్రల్–ఎర్త్ లింక్ వేయకూడదు; ఇది సరఫరా వ్యవస్థ రూపకల్పన ప్రకారం మాత్రమే ఉండాలి.

### 5. వైరింగ్ అమరిక


వైర్లను నేలపై, నీటిలో, కార్పెట్ లేదా టార్పాలిన్ కింద వేయకూడదు. భక్తులు నడిచే ప్రదేశంలో కేబుల్ వెళ్లాల్సి వస్తే హెవీ డ్యూటీ కేబుల్ ప్రొటెక్టర్ ర్యాంప్ ఉపయోగించాలి. సాధ్యమైనంతవరకు కేబుల్స్‌ను ఎత్తులో, PVC conduit లేదా కవర్ ఉన్న కేబుల్ ట్రేలో బిగించాలి. విద్యుత్ తీగలను ఇనుప వైర్‌తో లేదా స్టేపుల్స్‌తో బిగించకూడదు; ఇన్సులేటెడ్ క్లాంపులు, కేబుల్ టైలు ఉపయోగించాలి. వైర్లను ముడివేసి ఇన్సులేషన్ టేప్ చుట్టడం సురక్షితమైన జాయింట్ కాదు. జంక్షన్ బాక్స్, కనెక్టర్, క్రింపింగ్ లగ్స్ ఉపయోగించాలి. పూర్తిగా చుట్టి ఉన్న ఎక్స్‌టెన్షన్ కేబుల్ రీల్స్‌పై ఎక్కువ లోడ్ వేయకూడదు; వేడి పెరుగుతుంది. స్విచ్‌బోర్డులు, ప్లగ్ పాయింట్లు పిల్లలు లేదా భక్తులు తాకలేని ఎత్తులో ఉండాలి. ప్రతి సర్క్యూట్‌పై "లైటింగ్", "సౌండ్", "స్టేజ్", "సాకెట్స్" అని లేబుల్ పెట్టాలి.

### 6. ఎర్తింగ్ అత్యంత ముఖ్యమైనది

మండపానికి ప్రత్యేకంగా ప్రమాణాలకు అనుగుణమైన ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేయాలి. DB, జనరేటర్ బాడీ, సౌండ్ ర్యాక్, స్టేజ్, ఇనుప స్తంభాలు, మెటల్ డెకరేషన్ ఫ్రేములు, లైటింగ్ బాడీలు అన్నింటినీ ఎర్త్‌కు బాండ్ చేయాలి. ఎర్త్ కంటిన్యుటీ ఒక్కచోట కూడా తెగకుండా ఉండాలి. ఎర్త్ రెసిస్టెన్స్‌తో పాటు ఎర్త్ ఫాల్ట్ లూప్ ఇంపెడెన్స్‌ను కొలిచి, ఫాల్ట్ వచ్చినప్పుడు MCB/RCCB నిర్ణీత సమయంలో ట్రిప్ అవుతుందని నిర్ధారించాలి."ఎర్త్ రెసిస్టెన్స్ 5 ఓంలలో ఉంది" అనే ఒక్క పరీక్షతో సరిపెట్టకూడదు; RCCB ట్రిప్ టైమ్, ఎర్త్ కంటిన్యుటీ కూడా పరీక్షించాలి.

### 7. వర్షం, తడి పరిస్థితుల్లో

DBను నేలకంటే ఎత్తులో, వర్షం నేరుగా పడని ప్రదేశంలో అమర్చాలి.DBకి పైభాగంలో ప్రత్యేక వెదర్‌ప్రూఫ్ కవర్ ఉండాలి; ప్లాస్టిక్ కవర్‌తో చుట్టడం సరైన పరిష్కారం కాదు. వైర్లు, ప్లగ్‌లు లేదా జంక్షన్



బాక్సులు తడిస్తే వెంటనే సరఫరాను నిలిపివేయాలి.తడి చేతులతో స్విచ్‌లు తాకకూడదు.వర్షం తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించే ముందు లైసెన్స్‌డ్ సిబ్బందితో తనిఖీ చేయించాలి. చేరువలో ఉన్న అలంకరణ లైట్లకు సాధ్యమైనంతవరకు 12/24V SELV LED వ్యవస్థ ఉపయోగించాలి; డ్రైవర్/SMPSను పొడి ప్రదేశంలో ఉంచాలి.

### 8. జనరేటర్ ఉపయోగిస్తే

జనరేటర్‌ను ప్రజలకు దూరంగా, గాలి ప్రసరణ ఉన్న పొడి ప్రదేశంలో బారికేడింగ్ చేసి ఉంచాలి.డిస్కం సరఫరా–జనరేటర్ మధ్య మెకానికల్ ఇంటర్‌లాక్ ఉన్న changeover switch ఉపయోగించాలి.జనరేటర్‌ను ప్లగ్ ద్వారా మండపం సాకెట్‌కు కలిపి "బ్యాక్ ఫీడ్" చేయకూడదు.జనరేటర్ బాడీ, న్యూట్రల్–ఎర్తింగ్ విధానాన్ని అర్హత కలిగిన కాంట్రాక్టర్ రూపొందించాలి. జనరేటర్ దగ్గర డీజిల్‌ను అధికంగా నిల్వ చేయకూడదు; పొగ మండపంలోకి రాకుండా చూడాలి. జనరేటర్ సరఫరాపైనా సక్రమంగా పనిచేస్తుందో పరీక్షించాలి.

### 9. విద్యుత్ లైన్లు, స్తంభాల దగ్గర

విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ లేదా ఓవర్‌హెడ్ LT/HT లైన్ల కింద మండపం నిర్మించకూడదు. విద్యుత్ స్తంభాలను మండపం, బ్యానర్, లైట్లు లేదా జెండాలకు ఆధారంగా ఉపయోగించకూడదు. చట్టబద్ధమైన లైన్ క్లియరెన్స్‌ను స్థానిక డిస్కం ఇంజనీర్‌తో పరిశీలించాలి; కంటిచూపుతో అంచనా వేయకూడదు. విగ్రహం, క్రేన్, ఊరేగింపు వాహనం, జెండాలు, ఇనుప పైపులు విద్యుత్ లైన్లకు చేరకుండా మార్గాన్ని ముందుగానే పరిశీలించాలి. తెగిపడిన తీగ దగ్గరకు వెళ్లకుండా కనీసం 8–10 మీటర్ల దూరంలో ప్రజలను నిలిపి వెంటనే 1912కు సమాచారం ఇవ్వాలి.

### 10. రోజువారీ భద్రతా తనిఖీ

ప్రతిరోజూ కార్యక్రమం ప్రారంభానికి ముందు, అలాగే వర్షం తర్వాత:

- **కేబుల్స్ దెబ్బతిన్నాయా?**
- **జాయింట్లు వేడెక్కుతున్నాయా?**
- **ప్లగ్‌లు వదులుగా ఉన్నాయా?**
- **DBలో నీరు లేదా తేమ ఉందా?**
- **ఎర్త్ వైర్ తెగిందా?**
- **RCCB "TEST" బటన్ నొక్కితే ట్రిప్ అవుతోందా?**
- **ఏదైనా ఇనుప భాగంపై కరెంట్ లీకేజీ ఉందా?**
- **ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ అందుబాటులో ఉందా?**
- **మెయిన్ స్విచ్ దగ్గరకు వెంటనే చేరగలుగుతున్నారా?**

అనే అంశాలను లైసెన్స్‌డ్ ఎలక్ట్రికల్ సిబ్బందితో పరిశీలించి లాగ్‌బుక్‌లో నమోదు చేయాలి.

### 11. ప్రమాదం జరిగితే

విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తిని నేరుగా చేతులతో తాకకూడదు. ముందుగా మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేయాలి.

అంబులెన్స్‌కు 108 లేదా అత్యవసర సేవలకు 112కు సమాచారం ఇవ్వాలి. శిక్షణ పొందిన వ్యక్తి మాత్రమే CPR చేయాలి.విద్యుత్ మంటపై నీరు లేదా ఫోమ్ పోయకూడదు; $CO_2$ లేదా ABC/DCP ఎక్స్‌టింగ్విషర్ ఉపయోగించాలి. డిస్కం అత్యవసర ఫిర్యాదుకు 1912ను సంప్రదించాలి.

### ప్రధాన సందేశం

"అనధికార కనెక్షన్ వద్దు—లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్ సేవలు తప్పనిసరి. సరైన ఎర్తింగ్, 30 mA RCCB/RCBO, లోడ్‌కు తగిన MCB, వెదర్‌ప్రూఫ్ వైరింగ్ ఉంటేనే మండపాన్ని విద్యుదీకరించాలి."

మండపం అందంగా కనిపించడం కంటే భక్తులు సురక్షితంగా ఇంటికి చేరడం అత్యంత ముఖ్యం. తెలంగాణ హైకోర్టు కూడా మండపాల వద్ద విద్యుత్ షాక్, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది.

**తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్క యాదగిరి**

# గ్రామీణ నిరుద్యోగానికి పరిశ్రమలు—యువత అనుసంధానమే పరిష్కారం




**వెలుతురు హైదరాబాద్/సూర్యాపేట, సెప్టెంబర్ 15:**

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు, ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు మధ్య బలమైన, నిరంతర అనుసంధానం ఏర్పడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొదవ లేకపోయినా, సంఘటిత రంగంలోని ఉద్యోగావకాశాలను అందుకునేందుకు సరైన వేదిక లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం వ్యవస్థీకృత కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు.సెప్టెంబర్ 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లపై మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొనే కంపెనీల ప్రతినిధులు, వందకు పైగా విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక అధికారులను ఉద్దేశించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. విద్యావంతులైన యువతలో నిరుద్యోగం సమాజాన్ని వేధిస్తున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు.ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీతోపాటు వివిధ వృత్తి విద్యాకోర్సులు చదివించేందుకు తల్లిదండ్రులు తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేస్తున్నప్పటికీ, చదువు పూర్తయిన తరువాత పిల్లలకు తగిన ఉద్యోగాలు లభించక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా తన సుదీర్ఘ ప్రజాజీవితంలో ఇటువంటి తల్లిదండ్రులను అనేకమందిని కలిశానని చెప్పారు.మునగాల వంటి గ్రామంలో చదివిన ఇంజినీరింగ్ లేదా వృత్తి విద్యా పట్టభద్రుడికి హైదరాబాద్‌లో నివసించే యువకుడితో సమానంగా ప్రముఖ కంపెనీలను సంప్రదించే అవకాశం ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ ఖాళీల వివరాలు తెలుసుకోవడం, పేరొందిన సంస్థలను సంప్రదించడం, పదేపదే హైదరాబాద్‌కు ప్రయాణించడం, ఇంటర్వ్యూలకు హాజరుకావడం గ్రామీణ యువతకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు."గ్రామీణ యువత ప్రముఖ కంపెనీల వద్దకు సులభంగా చేరుకోలేకపోతే, ఆ కంపెనీలనే గ్రామీణ యువత ముంగిటకు తీసుకురావాలి. అదే కోదాడ మెగా జాబ్‌మేళా ప్రధాన ఉద్దేశం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, విద్యాసంస్థలు అందిస్తున్న అర్హతలు, యువతలో ఉన్న ప్రతిభ——ఈ మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నమే ఈ జాబ్‌మేళా అని తెలిపారు. ఒకే ప్రాంగణంలో అనేక సంస్థల ప్రతినిధులను కలిసి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం గ్రామీణ నిరుద్యోగులకు కల్పించనున్నట్లు చెప్పారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో 200కు పైగా కంపెనీలు పాల్గొనగా, ఈసారి కోదాడ జాబ్‌మేళాకు సుమారు 300 కంపెనీలను ఆహ్వానించినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌తోపాటు వివిధ పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంస్థలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమలను ఇందులో భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు.అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతోపాటు సిమెంట్, తయారీ, సేవలు, ఐటీ, ఫార్మా, నిర్మాణ, వ్యాపార రంగాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి పరిశ్రమ జాబ్‌మేళాలో పాల్గొనేలా పరిశ్రమల శాఖ అధికారులు వ్యక్తిగతంగా సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ సమన్వయంతో ఈ నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాబ్‌మేళా ద్వారా 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు సాధ్యమైనంత వరకు జాబ్‌మేళా ప్రాంగణంలోనే ఆఫర్ లెటర్లు అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తారని వెల్లడించారు.జాబ్‌మేళాపై ఇప్పటికే సుమారు లక్షన్నర మంది ఉద్యోగార్థులకు బల్క్ సందేశాలు పంపించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు.ఆన్‌లైన్ నమోదు ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం వంటి వివరాలను ముందుగానే వర్గీకరించి, కంపెనీలు తెలిపిన మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, మండల స్థాయి అధికారులు తమ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి జాబ్‌మేళా సమాచారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు.జాబ్‌మేళాకు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు సంబంధించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదికకు ఇరువైపులా సుమారు 200 మీటర్ల వరకు వాహనాల రాకపోకలను నియంత్రించి, అభ్యర్థులు సులభంగా నడిచి వెళ్లేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని



సూచించారు. కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతోపాటు రవాణా, వసతి, భోజన సదుపాయాల సమన్వయ బాధ్యతలను కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట ఆర్డీఓలకు అప్పగించినట్లు తెలిపారు.అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు.ఆన్‌లైన్ నమోదు ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం వంటి వివరాలను ముందుగానే వర్గీకరించి, కంపెనీలు తెలిపిన మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు.ఆన్‌లైన్ నమోదు ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం వంటి వివరాలను ముందుగానే వర్గీకరించి, కంపెనీలు తెలిపిన మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. "ప్రభుత్వ బాధ్యత అవకాశాల వేదికను నిర్మించడం, పేరొందిన కంపెనీలను గ్రామీణ యువత వద్దకు తీసుకురావడం. ఆ వేదికపై తమ ప్రతిభను నిరూపించుకొని ఉద్యోగాన్ని సాధించే అవకాశం ప్రతి యువతీ యువకుడికీ కల్పిస్తాం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.కోదాడ మెగా జాబ్‌మేళా కేవలం ఒక్కరోజు నిర్వహించే నియామక కార్యక్రమంగా మిగిలిపోకూడదని, గ్రామీణ ప్రతిభను విద్యాసంస్థలు, సంఘటిత పారిశ్రామిక రంగంతో అనుసంధానించే శాశ్వతమైన, ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయగల ఆదర్శ నమూనాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు.ఆన్‌లైన్ నమోదు ద్వారా అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం వంటి వివరాలను ముందుగానే వర్గీకరించి, కంపెనీలు తెలిపిన మానవ వనరుల అవసరాలకు అనుగుణంగా అనుసంధానం చేసేందుకు వీలవుతుందని చెప్పారు. తరగతి గది నుంచి ఇంటర్వ్యూ గదికి, అక్కడి నుంచి ఉద్యోగ నియామక పత్రం వరకు యువత ప్రయాణాన్ని ఒకే వేదికపై సాకారం చేయడమే ఈ జాబ్‌మేళా లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహతోపాటు వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులు, సాధికారతకు 42 ఏళ్లుగా బలమైన గొంతుకగా మహిళా కాంగ్రెస్: డా. రేఖ బోయలపల్లి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15: అఖిల భారత మహిళా కాంగ్రెస్ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీభవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించాం. తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి నాయకత్వంలో, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి సమక్షంలో కేక్ కట్ చేసి ఈ చారిత్రాత్మక సందర్భాన్ని జరుపుకున్నాం.గడిచిన 42 సంవత్సరాలుగా మహిళా కాంగ్రెస్ మహిళల హక్కుల పరిరక్షణకు బలమైన గొంతుకగా నిలుస్తోంది. మహిళలకు న్యాయం, భద్రత, సమానత్వం కల్పించడం తోపాటు మహిళలపై జరుగుతున్న నేరాలు, వివక్షకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతోంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని దృఢంగా డిమాండ్ చేస్తోంది.అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా గారి స్ఫూర్తిదాయక నాయకత్వంలో దేశవ్యాప్తంగా మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, మహిళా నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం.తెలంగాణలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. మహిళలకు ఆర్థిక సహాయం, స్వయం సహాయక సంఘాల బలోపేతం,




ఉచిత బస్సు ప్రయాణం, ఉపాధి అవకాశాలు మరియు అనేక సంక్షేమ పథకాల ద్వారా వారిని ఆర్థికంగా స్వతంత్రులు, స్వావలంబులుగా తీర్చిదిద్దుతోంది.మహిళల గౌరవం, సమానత్వం, భద్రత, హక్కులు మరియు రాజకీయ ప్రాతినిధ్యం కోసం ధైర్యంగా పోరాడుతున్న మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

డా. రేఖ బోయలపల్లి
ఉపాధ్యక్షురాలు
తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

# బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు

- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15: తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి నాయకత్వంలో, గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ తరఫున మంగళహారతులతో స్వాగతం పలికి, కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించాం.కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, మహిళా నాయకులు మరియు కార్యకర్తలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆయన నాయకత్వం స్ఫూర్తిదాయకం.




ఆయన నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నాను.

### ఎంబీబీఎస్ అడ్మిషన్ల కన్వీనర్

# కోటా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు

- 19వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కాలేజీల్లో చేరేందుకు గడువు
- మేనేజ్‌మెంట్ కోటా ఎంబీబీఎస్/బీడీఎస్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు కూడా విడుదల

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15: 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ అడ్మిషన్ల కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపును కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (KNRUHS) మంగళవారం విడుదల చేసింది. కాలేజీల వారీగా సీట్ల కేటాయింపు వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 4 గంటలలోపు తమకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో చేరాలి. చేరే సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్లు, ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలని యూనివర్సిటీ తెలిపింది.అలాగే, మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్/బీడీఎస్ సీట్ల ఫస్ట్ ఫేజ్ కేటాయింపులను కూడా యూనివర్సిటీ విడుదల చేసింది. ఈ కేటగిరీలో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 6 గంటలలోపు తమకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో చేరాలి. అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్లు, ఇతర పత్రాలను సమర్పించి అడ్మిషన్ పూర్తి చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది.మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ అకడమిక్ సెషన్ సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమైందని యూనివర్సిటీ తెలిపింది.

విద్యార్థులు నిర్ణీత గడువులో తమ అడ్మిషన్లను పూర్తి చేసుకోవాలని సూచించింది.

# తెలంగాణ అంతటా కాంగ్రెస్ డిజిటల్ ఉనికిని బలోపేతం చేయాలి

- సమకాలీన రాజకీయాల్లో సోషల్ మీడియా అనివార్యం
- ఏఐ, రీల్స్, సరికొత్త డిజిటల్ ధోరణులను అందిపుచ్చుకోవాలి
- ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి చేరేలా సమర్థంగా ప్రచారం చేయాలి
- కోదాడలో కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్లకు దిశానిర్దేశం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

వెలుతురు హైదరాబాద్/కోదాడ, సెప్టెంబర్ 15:

తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ డిజిటల్ ఉనికిని మరింత విస్తరించి, బలోపేతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయ కార్యాచరణలో సోషల్ మీడియా విడదీయరాని భాగంగా మారిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ శ్రేణులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.సూర్యాపేట జిల్లా కోదాడలో ఆదివారం రాత్రి నిర్వహించిన కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ల మార్గదర్శక, ముఖాముఖి సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రసంగించారు. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ధోరణులు, సాంకేతిక మార్పులను తెలుసుకోవడం తోపాటు కృత్రిమ మేధస్సు (ఏఐ), షార్ట్ వీడియో రీల్స్ వంటి ఆధునిక సమాచార సాధనాలను సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.రాజకీయ సమాచార వ్యవస్థ స్వరూపం పూర్తిగా మారిపోయిందని, రాజకీయ పార్టీలు, కార్యకర్తలు ఇకపై సంప్రదాయ ప్రచార పద్ధతులపైనే ఆధారపడే పరిస్థితి లేదన్నారు. ప్రజలతో నిరంతరం అనుసంధానమవుతూ పార్టీ సందేశాన్ని విస్తృత వర్గాలకు చేరవేయాలంటే డిజిటల్ వేదికలపై బలమైన, సృజనాత్మకమైన ఉనికి తప్పనిసరని స్పష్టం చేశారు.ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి వేదికలు రాజకీయ, ప్రజా సమాచార రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా సంక్షిప్త వీడియోలకు ఆదరణ వేగంగా పెరుగుతోందన్నారు. కేవలం ఫొటోలు, క్యాప్షన్లతో కూడిన సాధారణ పోస్టులకంటే సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా రూపొందించిన రీల్స్ ప్రజల్లో ఎక్కువ ఆసక్తిని, స్పందనను కలిగిస్తాయని తెలిపారు.“మనం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు సమర్థంగా చేరాలి. సోషల్ మీడియాలో నిరంతరం క్రియాశీలంగా ఉంటూ మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలియజేయాలి” అని మంత్రి సోషల్ మీడియా కార్యకర్తలకు సూచించారు. సంప్రదాయ పోస్టింగ్ విధానాలకే పరిమితం కాకుండా మారుతున్న ప్రజల అభిరుచులను అర్థం చేసుకోవాలని కోరారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులను సమాచార ప్రధానంగా, దృశ్యపరంగా ఆకట్టుకునేలా, తక్కువ సమయంలో



ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో రూపొందించాలని చెప్పారు.చాట్‌జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు సాధనాలు రాజకీయ సమాచార వ్యాప్తితోపాటు పరిపాలనా వ్యవహారాల్లోనూ ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. తన అనుభవాన్ని ప్రస్తావిస్తూ, స్వరంతో చెప్పిన విషయాలను క్రమబద్ధమైన లిఖిత సమాచారంగా మార్చడం, నోట్స్, అధికారిక సమాచార ప్రతులను రూపొందించడం వంటి పనుల్లో ఏఐని సమర్థంగా వినియోగించుకోవచ్చన్నారుముఖ్యమైన సమావేశాలకు సన్నద్ధమయ్యేందుకు కూడా ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. సంబంధిత నేపథ్య సమాచారాన్ని అందించడం ద్వారా కీలకమైన చర్చాంశాలను సంక్షిప్తంగా పొందడంతోపాటు ఆలోచనలను ఒక క్రమబద్ధమైన ప్రజెంటేషన్‌గా రూపొందించుకోవచ్చన్నారు.ఏఐని సమర్థంగా ఉపయోగించడానికి అత్యున్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. నేర్చుకోవాలనే ఆసక్తి, స్పష్టమైన సూచనలు ఇచ్చే నైపుణ్యం, మారుతున్న సాంకేతిక పరిణామాలపై నిరంతర అవగాహన ఉంటే సరిపోతుందన్నారు. సాంకేతిక ప్రపంచం వేగంగా ముందుకు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు వెనుకబడకుండా కాలంతోపాటు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి హాజరైన కార్యకర్తలు చురుగ్గా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవడాన్ని మంత్రి అభినందించారు.కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్లు తెలంగాణ వ్యాప్తంగా పార్టీ డిజిటల్ విస్తృతిని మరింత పెంచుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐ, రీల్స్, ఇతర ఆధునిక డిజిటల్ వేదికలను సృజనాత్మకంగా, బాధ్యతాయుతంగా వినియోగిస్తూ కాంగ్రెస్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రజలతో పార్టీ అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి పాల్గొన్నారు.

# ఆశీర్వాద దీపం వెలిగించండి – మోదీని దీవించండి

- పవిత్ర నదీ జలాలతో ఆలయాల్లో అభిషేకం చేస్తాం
- రంగోళి కార్యక్రమాలు నిర్వహిస్తాం
- కేంద్ర పథకాలపై గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామా ఆర్టిస్టుల్లా మారారు
- బీఆర్ఎస్ నేతలంతా శుద్ద పూసలా? ఏ ఒక్క అవినీతి చేయలేదా?
- అవినీతికి పాల్పడుతున్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేసి జైలుకు పంపడం లేదు
- అసెంబ్లీలో కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ ఎందుకు నిలదీయడం లేదు
- రెండు పార్టీల తీరును చూసి జనం అసహ్యించుకుంటున్నారు
- అవినీతి అనే నాణేనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బొమ్మ, బొరుసు లాంటివి
- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నడపలేని పరిస్థితి
- కర్నాటక సీఎం శివకుమార్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- కేంద్రమే ఆదుకోవాలని శివకుమార్ వేడుకునే దుస్థితి
- శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ మాదిరిగా తెలంగాణ మారే ప్రమాదం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 15:

గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో “సేవా సంకల్ప్ అభియాన్ – జన్ సేవా హీ ప్రభు సేవా” పేరిట దేశవ్యాప్తంగా విస్త్రత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. అందులో భాగంగా సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు ‘ఆశీర్వాద దీపం’ పేరిట మోదీ నిండు నూరేళ్లు ప్రజా సేవలో తరలించాలని భగవంతుడిని వేడుకుంటూ దీపాలను వెలిగించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులంతా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే రోజు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మంగళవారం రోజున సాయంత్రం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో




మాట్లాడారు. ఏమన్నారంటే....సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు “ఆశీర్వాద దీపం” పేరిట దేశవ్యాప్తంగా అందరం దీపాన్ని వెలిగించి మోదీ నిండు నూరేళ్లు ప్రజాసేవలో తరలించాలని ప్రార్థిస్తూ భగవంతుడిని వేడుకుంటాం. కేంద్రం నుండి లబ్ది పొందిన వాళ్లంతా “ఆశీర్వాద దీపం” పాల్గొనాలని కోరుతున్నాం. సెప్టెంబర్ 17న పగటిపూట దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తాం.అట్లాగే “సేవ–అంకితభావం–25 సంవత్సరాలు”, “వికసిత భారతదేశం” అనే అంశాలపై సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిత్రలేఖనం, ప్రసంగ పోటీలు నిర్వహిస్తాం. ప్రధాని మోదీజీ 25 ఏళ్ల ప్రజాసేవను విస్త్రతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామాల్లో వివిధ రూపాల్లో విస్తృతంగా కళా ప్రదర్శనలు నిర్వహిస్తాం.“ఆంగన్ మిలన్ సేవ” పేరుతో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వర అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానిస్తాం. మోదీ పాలనలో ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులపై లబ్ధిదారుల అభిప్రాయాలను రీల్స్, వీడియోలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తాం.‘సేవా జ్యోతి కలశ యాత్ర – వికసిత భారతదేశ సంకల్పం” పేరుతో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు క్రుతజ్ఞతలు తెలియజేస్తూ అక్టోబర్ 7న గ్రామాలు, ప్రాంతాల్లో యాత్రలు నిర్వహించాలి. 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణం కోసం ప్రజలను ఏకం చేయాలి. వడ్నాగర్ నుండివారణాసి, వారణాసి నుండి వడ్నాగర్ పేరిట పవిత్ర నదుల జలంతో వడ్నాగర్ లోని హటకేశ్వర్ మహాదేవ్ ఆలయంలో, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో జలాభిషేకం చేయాలి.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ప్రజల భాగస్వామ్యంతో ఏదైనా ఒక సేవా కార్యక్రమంలో పాల్గొనాలి. “సేవా సేతు అభియాన్” పేరుతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు అసెంబ్లీ, మండల స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి కేంద్ర సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు ఒకేచోట నేరుగా అందించేలా చేయాలి. దీంతోపాటు ప్రజా సంక్షేమ పథకాలు, జాతీయ చిహ్నాలు, అభివృద్ధి చెందిన భారతదేశ సందేశాన్ని రంగోలి రూపంలో ప్రదర్శించాలి. సేవా ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ పేరిట యువ ఆవిష్కర్తలను ఒకేచోట చేర్చి కొత్త ఆలోచనలకు, పరిష్కార మార్గాలను కనుగొనేలా కార్యక్రమం నిర్వహించాలి. సుపరిపాలన– సేవా సంవాద్ పేరుతో ప్రధాన నగరాల్లో అక్టోబర్ లో సర్పంచులను, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించాం. ఈ విస్త్రత కార్యక్రమాల్లో ప్రజలు, కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.అట్లాగే ఈనెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడకలు నిర్వహిస్తున్నాం. ఈ వేడుకలను విజయవంతం చేయాలని ప్రజలను కోరుతున్నా. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాట తప్పాయి. మజ్లిస్ పార్టీకి భయపడి ఆ పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవాలు జరపడం లేదు. తెలంగాణ అమరవీరుల బలిదానాలను పట్టించుకోకపోవడం, సమాజానికి చూపకపోవడం సిగ్గు చేటు.రాబోయే తరాలకు స్ఫూర్తి నింపేలా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తాం. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఊరూవాడా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తాం. పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యంశాలుగా పొందుపరుస్తాం. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్న తీరు సిగ్గు చేటు. రెండు పార్టీలు కుమ్మక్కై ప్రజా సమస్యలను దారి మళ్లిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే. ఇద్దరూ డ్రామా ఆర్టిస్టుల్లా మారారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు. బీఆర్ఎస్ నేతలంతా శుద్ద పూసలా? ఏ ఒక్క అవినీతి చేయలేదా?. అవినీతికి పాల్పడుతున్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేసి జైలుకు పంపడం లేదు. అసెంబ్లీలో కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ ఎందుకు నిలదీయడం లేదు. రెండు పార్టీల తీరును చూసి జనం అసహ్యించుకుంటున్నారు. అసెంబ్లీ సభా సమయాన్ని వృధా చేయడం తప్ప రెండు పార్టీలు చేస్తుందేమిటి?.అవినీతి అనే నాణేనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బొమ్మ బొరుసు లాంటివి. పార్లమెంట్ లో నల్ల టీషర్టులు వేసుకొచ్చిన రాహుల్ గాంధీని, కాంగ్రెస్ ఎంపీలను లోక్ సభ స్పీకర్ సస్పెండ్ చేయలేదు. కాంగ్రెస్ పార్టీకి అక్కడో విధానం, ఇక్కడో విధానం అవలంబించడం సిగ్గు చేటు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడపలేని పరిస్థితి. కర్నాటక సీఎం శివకుమార్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం.కేంద్రమే ఆదుకోవాలని శివకుమార్ వేడుకునే దుస్థితి.తెలంగాణలోనూ అదే దుస్థితి. భూములు అమ్ముకుని ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి ఏర్పడింది. శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ మాదిరిగా తెలంగాణ మారే ప్రమాదం. కొండా సురేఖ వ్యవహారం కాంగ్రెస్ అంతర్గత వ్యవహారం. ఈ అంశంపై నేను స్పందించాల్సిన అవసరం లేదు.

# చెన్నూర్ పుష్కరఘాట్‌కు శంకుస్థాపన



- గోదావరి పుష్కరాలకు రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ.8 కోట్లతో ఆధునిక స్నానఘట్టాల నిర్మాణం
- రూ.17 కోట్లతో శివాలయం శివాలయం అభివృద్ధి
- క్రొకోడైల్ పార్క్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, వెలుతురు సెప్టెంబర్ 15:**

గోదావరి పుష్కరాలు–2027ను పురస్కరించుకుని చెన్నూర్‌లో పుష్కరఘాట్ నిర్మాణానికి శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం శంకుస్థాపన చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్లు, రహదారులు, మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఆధునిక స్నానాల ఘాట్లను రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు చెన్నూర్‌కు సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఘాట్‌ను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.1,000 కోట్ల నిధులు కేటాయించిందని మంత్రి చెప్పారు. కాళేశ్వరం, ధర్మపురి తదితర ప్రధాన పుణ్యక్షేత్రాలకు టైర్–1 కింద నిధులు కేటాయించగా.. చెన్నూర్ పుష్కరాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు చెన్నూర్ అభివృద్ధికి సుమారు రూ.70 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.పుష్కరాల సందర్భంగా చెన్నూర్‌లో ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పదో వార్డు నుంచి పుష్కరఘాట్ వరకు రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లు, చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులకు రూ.5.5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణాపరమైన ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రోడ్డు విస్తరణ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్న వ్యాపారులకు అండగా నిలుస్తామని మంత్రి అన్నారు. 20 దుకాణాల నిర్మాణానికి రూ.1.20 కోట్ల DMFT నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. గతంలో తెలంగాణ తల్లి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి కూడా దుకాణాలు నిర్మించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.చెన్నూర్‌లోని శివాలయాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.17 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. క్రొకోడైల్ పార్క్‌ను కూడా పర్యాటక



కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అక్కడ గెస్ట్‌హౌస్‌ల నిర్మాణంతో పాటు పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.చెన్నూర్ పట్టణ రూపురేఖలను మార్చి ఆధునిక పట్టణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అన్ని వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. పుష్కరాల కోసం చేపడుతున్న పనులతో పాటు అమృత్ పథకం కింద సుమారు రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇంటింటికీ నల్లా, అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.చెన్నూర్‌లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఈ నెలలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ఆసుపత్రి ప్రారంభంపై చర్చించినట్లు చెప్పారు. అక్టోబర్ 1 లేదా 2 తేదీల్లో ఆసుపత్రిని ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.చెన్నూర్ అభివృద్ధి పనులకు ప్రజలు, వ్యాపారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చెన్నూర్‌ను అభివృద్ధిలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రపై 'యాత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



- ప్రజాభవన్‌లో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రకు సంబంధించిన అనుభవాలను.. పుస్తక రూపంలో తీసుకొచ్చిన సీఎం పీఆర్ఓ శ్రీధర్ మామిడాల 'యాత్ర' పుస్తకాన్ని మంత్రి సీతక్క ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు.పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రను పీఆర్ఓగా శ్రీధర్ మామిడాల మీడియా ద్వారా ప్రజలకు చేరవేశారు. ఆ యాత్ర సందర్భంగా తనకు ఎదురైన అనుభవాలు, చూసిన పరిణామాలు, ప్రజల స్పందన తదితర అంశాలను శ్రీధర్ పుస్తక రూపంలో తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క శ్రీధర్ మామిడాలను అభినందించారు. రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర కీలక పాత్ర పోషించిందని తెలిపారు.రేవంత్ రెడ్డి పాదయాత్రలో చోటుచేసుకున్న పరిణామాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో శ్రీధర్ మామిడాల తనవంతు పాత్ర పోషించారని మంత్రి సీతక్క ప్రశంసించారు. పాదయాత్ర అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని, భవిష్యత్ తరాలకు ఈ పుస్తకం విలువైన సమాచారంగా నిలుస్తుందని ఆమె అన్నారు.రేవంత్ రెడ్డి పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలపై చూపిన ప్రభావాన్ని, ఆ సమయంలో ప్రజల్లో నెలకొన్న స్పందనను 'యాత్ర' పుస్తకం ప్రతిబింబిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాత్ర అనుభవాలను రికార్డు చేసిన చదువుకో పుస్తక రచయిత శ్రీధర్ మామిడాలను మంత్రి సీతక్క అభినందించారు.

# రైతు నేస్తం 107వ ఎపిసోడ్‌లో ప్రకృతి వ్యవసాయ కిట్ల పంపిణీ

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 15:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం 107వ ఎపిసోడ్ మంగళవారం ప్రసారమైంది. ఈ ఎపిసోడ్‌లో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) పథకం కింద రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ & వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్రమోహన్, ఐఏఎస్ పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్ పరిచయ వ్యాఖ్యలతో ప్రారంభించారు. అనంతరం PJTAU మరియు వ్యవసాయ శాఖకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.ఎల్‌నినో ప్రభావం అంశంపై IMD శాస్త్రవేత్త డా. శ్రావణి, భూగర్భ జల శాఖ సంయుక్త సంచాలకులు, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రమేష్ తదితరులు వర్షపాతం పరిస్థితి, భూగర్భ జలమట్టాలు, నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై వివరించారు. జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం రాజారాం తండాకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీ ప్రకాష్ నాయక్ తన విజయగాథను రైతులతో పంచుకున్నారు. ఏడు రకాల వరి సన్న వంగడాల ప్రాముఖ్యతపై PJTAU వరి పరిశోధనా విభాగం ప్రధాన శాస్త్రవేత్త, డైరెక్టర్ డా. వై. చంద్రమోహన్ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్, IAS మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉందని, ఆరోగ్య స్పృహతో వినియోగదారులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు శ్రీ ప్రకాష్ నాయక్‌తో స్వయంగా సంభాషించి, ఆయన అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలని, ఆ స్ఫూర్తితో మరింతమంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కిట్లను అందజేశారు.పండించిన పంటను రైతులు నేరుగా వినియోగదారులకు విక్రయించినప్పుడే అధిక ఆదాయం పొందగలరని, ఇందుకోసం సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల కోసం ప్రత్యేకంగా 'టీజీ ఆర్గానిక్స్' యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్‌లో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల పూర్తి వివరాలు పొందుపరచామని, సేంద్రియ ఉత్పత్తులు కోరుకునే వినియోగదారులు ఈ యాప్ ద్వారా సరైన సమాచారం పొంది నేరుగా కొనుగోలు చేయవచ్చని వివరించారు. దళారీ వ్యవస్థపై ఆధారపడకుండా రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPO)గా ఏర్పడి సొంతంగా మార్కెటింగ్ చేసుకున్నప్పుడే ఆదాయం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ సంఘాల బలోపేతం కోసం ఈ నెలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులంతా కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశమై, వాటి బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం అమలు తీరు గురించి వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, IAS మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం చేపడుతున్న రైతులను ప్రోత్సహించేలా ఈ పథకం ద్వారా క్షేత్రస్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను ఏర్పాటు చేసి, గ్రామస్థాయిలో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు ఫలితాల పత్రాలను అందజేస్తున్నామని, గ్రామస్థాయిలోనే బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసి ఘనజీవామృతం, బీజామృతం, జీవామృతం వంటి కషాయాల తయారీపై శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్‌లో ఏడు వరి సన్న రకాలు పండించిన రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఈ విత్తనాలు వేసిన రైతులు తమ కొనుగోలు వివరాలను సంబంధిత డీలర్ల వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, డీలర్ల వద్ద కొనుగోలు చేయకుండా సొంత విత్తనాలను వినియోగించిన రైతులు స్వీయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించి, వ్యవసాయ విస్తీర్ణాధికారి వద్ద ఆన్‌లైన్‌లో తమ సాగు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే, రైతులు తాము సాగు చేసిన వివిధ పంటల విస్తీర్ణ వివరాలను తమ పొలాల వద్దకు వచ్చే వ్యవసాయ వాలంటీర్లకు అందజేసి, డిజిటల్



క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట వివరాలు నమోదైన అనంతరం రైతులకు మెసేజ్ రూపంలో నిర్ధారణ సమాచారం అందుతుందని, ఇందులో ఏమైనా తేడాలు ఉంటే 72 గంటల్లోపు వ్యవసాయ విస్తీర్ణాధికారిని కలిసి సరిచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.అనంతరం రాజేంద్రనగర్‌లోని కూరగాయల పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. జె. శ్రీనివాస్, ఎల్‌నినో నేపథ్యంలో పండిస్తున్న కూరగాయల పంటల యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు.కార్యక్రమం చివరిలో శాస్త్రవేత్తలు, అధికారులతో రైతులు నేరుగా ముఖాముఖి నిర్వహించి, తమ సందేహాలు, సూచనలు తెలియజేశారు.

# ప్రపంచ భాషా వేదికపై బలమైన స్థానం హిందీదే



- విదేశాల్లోనూ కోట్లాది మంది హిందీ మాట్లాడుతున్నారు
- ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై హిందీకి ఆదరణ లభిస్తోంది
- ఆత్మనిర్భర భారతదేశానికి అతిపెద్ద బలం మన స్థానిక భాషలే
- యూనివర్శిటీల్లోనూ స్థానిక భాషల్లో ఉన్నత విద్య అందించేలా పరిశోధన జరగాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- ముంబైలో నిర్వహిస్తున్న 'హిందీ దివస్' కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్

**ముంబై వెలుతురు సెప్టెంబర్ 15:**

ప్రపంచ భాషా వేదికపై హిందీ బలమైన స్థానం కలిగి ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. విదేశాల్లో సైతం కోట్లాది మంది హిందీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ వేదికలపై హిందీకి లభిస్తున్న గుర్తింపు భారతదేశ సాంస్కృతిక శక్తికి ప్రతీక అని కొనియాడారు. మహారాష్ట్రలోని నవీ ముంబైలోని CIDCO ఎగ్జిబిషన్ సెంటర్లో సోమవారం రోజున నిర్వహించిన 6వ అఖిల భారత అధికార భాషా సదస్సు(హిందీ దివస్)కు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏకనాథ్ షిండే, సునేత్రా అజిత్ పవార్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, థానే, స్థానిక పార్లమెంట్ సభ్యులు నరేశ్ గణపత్ మహస్కే, పార్లమెంటరీ రాజభాషా కమిటీ ఉపాధ్యక్షులు భర్తృహరి మహతాబ్, రాజభాషా శాఖ కార్యదర్శి అంజలీ ఆర్య తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అధికార భాషగా హిందీని ప్రోత్సహించడం, దాని వినియోగాన్ని మరింత విస్తరించడంతోపాటు అధికార భాషా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చించారు. హిందీ భాషను మరింత విస్తృతంగా, ప్రగతిశీలంగా వినియోగించడంతో పాటు, అధికార భాషా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రభుత్వానికి ఉన్న నిరంతర నిబద్ధతను ఈ పర్యటన ప్రతిబింబించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సదస్సు ను ఉద్దేశించి ఒక ప్రకటననే విడుదల చేశారు. ముఖ్యంశాలు...భాష నాగరికత, సంస్కృతికి ఆత్మ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ప్రేరణాత్మక మాటలు మనకు ఒక విషయాన్ని గుర్తు చేస్తాయి. భాష కేవలం మన భావాలను వ్యక్తం చేసే సాధనం మాత్రమే కాదు. అది మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు జాతీయ చైతన్యానికి ఆత్మ. మోదీ నాయకత్వంలో భారత్ నేడు ఆత్మనిర్భరత సాధించే దిశగా, విశ్వగురువుగా ఎదిగే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ఆత్మనిర్భర భారతదేశానికి అతిపెద్ద బలం మన స్థానిక భాషలు, మాతృభాషలే.కేంద్ర హోంమంత్రి అమిత్ షా హిందీతో పాటు భారతీయ భాషలను సాంకేతికత, పరిపాలన, ప్రపంచ స్థాయి సంభాషణతో అనుసంధానించేందుకు తీసుకున్న చారిత్రాత్మక చర్యలు ఎంతో గొప్పవి. ఆయన మార్గదర్శకత్వంలో రాజభాషా శాఖ అనేక ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించింది. ఇవి డిజిటల్ యుగంలో హిందీ, భారతీయ భాషలను మరింత బలోపేతం చేశాయి. రాజభాషా శాఖ గత కొన్ని సంవత్సరాల్లో అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టింది.'హిందీ శబ్ద్ సింధు' డిజిటల్ నిఘంటువులో ప్రస్తుతం 7 లక్షలకు పైగా పదాలు ఉన్నాయి. ఇందులో దాదాపు 25 వేల పదాలు భారతీయ భాషల నుంచి తీసుకున్నారు. ఇది కేవలం హిందీ భాషను విస్తరించడం మాత్రమే కాదు. భారతీయ భాషల మధ్య ఒక సజీవమైన వారధిని నిర్మించడం కూడా.నేటి కాలంలో హిందీకి ప్రపంచ వేదికపై బలమైన స్థానం ఉంది. విద్య, సమాచార ప్రసారం మరియు పరిపాలనా భాషగా హిందీ ప్రాధాన్యత నిరంతరం పెరుగుతోంది. హిందీ సినిమా, సాహిత్యం, జర్నలిజం హిందీకి కొత్త స్థాయి ప్రజాదరణను తీసుకొచ్చాయి. విదేశాల్లో కూడా కోట్లాది మంది హిందీ మాట్లాడుతున్నారు, అర్థం చేసుకుంటున్నారు. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ వేదికలపై హిందీకి లభిస్తున్న గుర్తింపు భారతదేశ సాంస్కృతిక శక్తికి ప్రతీక. మన మాతృభాషలు కేవలం ఇల్లు, కుటుంబానికే పరిమితం కాకూడదు. అవి పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు ఆధారంగా ఉండాలి. ప్రయోగశాలల్లో జరిగే పరిశోధనల్లో స్థానం పొందాలి. అంతర్జాతీయ వేదికలపై కూడా సమాన ప్రాధాన్యతతో వినిపించాలి. శాస్త్రీయ పరిశోధన భాషగా, పరిశ్రమ–వ్యాపార భాషగా, డిజిటల్ సంభాషణ భాషగా, ప్రపంచ దౌత్య భాషగా కూడా ఎదగాలి. భారతదేశ యువ శాస్త్రవేత్తలు హిందీ, భారతీయ భాషల్లో పరిశోధనలు చేసినప్పుడు, వ్యాపారవేత్తలు అదే భాషల్లో వ్యాపార నమూనాలను రూపొందించినప్పుడు, సాంకేతిక పరికరాలు కూడా మన భాషల్లో సులభంగా అందుబాటులోకి వచ్చినప్పుడు — అప్పుడే ఆత్మనిర్భర భారతదేశం అనే లక్ష్యం నిజమైన అర్థంలో సాకారం అవుతుంది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' అనే స్ఫూర్తితో హిందీ, అన్ని భారతీయ భాషల మధ్య మెరుగైన సంభాషణను ఏర్పాటు చేయడం మన లక్ష్యం.

### ముంబైలోని ఐకాన్ ల్యాబ్స్ ను సందర్శించిన బండి సంజయ్ కుమార్

ముంబై పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం రోజున ఉదయం ఐకాన్ ల్యాబ్స్ ను సందర్శించారు. వినాయక చవితిని పురస్కరించుకుని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ముంబైలో నివసిస్తున్న పలువురు తెలుగు భాషా ప్రేమికులు, వ్యాపారులు కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్ధభంగా ముంబైలోని తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనా బండి సంజయ్ ఆరా తీశారు. దేశంలోని అనేక రాష్ట్రాలు ముంబైలో భాషా–సంస్కృతికి అనుగుణంగా ప్రత్యేక భవనాలు నిర్మించినప్పటికీ సుదీర్ఘ చరిత్ర, విశిష్ట సాంస్కృతిక వారసత్వమున్న తెలుగు సమాజానికి ప్రత్యేక భవన్ లేకపోవడం బాధాకరమని ముంబై ఆంధ్రా మహాసభ, జింఖానా సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైలో తెలుగు భవన్ ను నిర్మించాలని కోరారు. ఈ విషయంలో అవసరమైన సహకారం అందిస్తానని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి కొండా రెడ్డి ది ముంబై ఆంధ్ర మహాసభ & జిమ్ఖానా శతాబ్దానికి చేరువైన ప్రస్థానాన్ని, తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యం, కళలు, తెలుగు సమాజ సేవ కోసం మహాసభ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను బండి సంజయ్ కుమార్‌కు వివరించారు.



# తెలంగాణ విమోచన చరిత్రను తొక్కిపెట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు: బీజేపీ రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ ఫైర్

- **ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మజ్లిస్ పార్టీకి లొంగిపోయి విమోచన ఉత్సవాల విస్మరణ**
- **తెలంగాణ వనరులను కొల్లగొడుతూ, ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్ట బెడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్**
- **ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీ జి. లక్ష్మణ్ రచించిన "సెప్టెంబర్ 17 - తెలంగాణ విమోచన దినము" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డా. కె. లక్ష్మణ్.**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో 610 జీవోపై ప్రజల్లో విస్తృత చైతన్యం తెచ్చి, ఉద్యమకారులకు దిశానిర్దేశనం చేసిన ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ గారి సేవలను బీజేపీ రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ కొనియాడారు. ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ రచించిన "సెప్టెంబర్ 17 – తెలంగాణ విమోచన దినము" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మేధావులు, విద్యావంతులను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర సంపదను దోపిడీ చేసి అధికారాన్ని అనుభవించడమే ఈ పాలకుల ధ్యేయంగా మారిందని విమర్శించారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించలేదన్న చారిత్రక వాస్తవాన్ని పాలకులు భావితరాలకు తెలియకుండా కనుమరుగు చేశారని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో వందలాది సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనమైనా.. హైదరాబాద్ స్టేట్, జునాగఢ్, జమ్మూ కాశ్మీర్ పాలకులు మొండికేశారని గుర్తుచేశారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన, రజాకార్ల అరాచకాలు, ఆడబిడ్డలను వివస్త్ర చేసి బతుకమ్మ ఆడించడంతో పాటు పరకాలలో నరమేధం సృష్టించడం వంటి దారుణ ఘటనలను ఎదుర్కొని ఎందరో వీరులు మువ్వన్నెల జెండా కోసం ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఈ నేల విముక్తి పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చకుండా వక్రీకరించారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే నూతన విద్యా విధానం (NEP) ద్వారా స్థానిక చరిత్రకు, మాతృభాషకు సముచిత గౌరవం దక్కిందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పన్నెండేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు (బీఆర్ఎస్, కాంగ్రెస్) తెలంగాణ విమోచన చరిత్రను మతంతో ముడిపెట్టి, ఎంఐఎం పార్టీకి లొంగిపోయి కప్పిపుచ్చాయని ఆరోపించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ, తెలంగాణలో మజ్లిస్ పార్టీని సంతృప్తిపర్చేందుకు అధికార పార్టీలు వెనకడుగు వేశాయన్నారు. కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారు 2022లో పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం తరపున అధికారికంగా విమోచన వేడుకలను ప్రారంభించి, జాతీయ జెండా ఎగురవేయడంతో పాటు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహించాలన్నా, ఆ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు.యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)పై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేస్తున్న విమర్శలను లక్ష్మణ్ తిప్పికొట్టారు. యూసీసీ ఏ మతానికీ వ్యతిరేకం కాదని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా దేశ పౌరులందరికీ సమాన హక్కులు, సమాన బాధ్యతలు కల్పించే చట్టమని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతూ.. హైదరాబాద్‌ను కాంక్రీట్ జంగల్‌గా మారుస్తూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ తదితర ప్రాంతాల్లోని విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు లేవని చెబుతూ, విలువైన భూములను అప్పనంగా ఎలా విక్రయిస్తారని ప్రశ్నించారు. నాటి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రక సత్యాలను వెలుగులోకి తెస్తూ విశేష కృషి చేసిన ప్రొఫెసర్ లక్ష్మణ్‌ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com